News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :57 | ఖమ్మం | ఆదివారం, ఏప్రిల్ 14, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

## దర్యాప్తు సంస్థలను పంపించి మోదీ ప్రభుత్వం బెదిరిస్తోంది.. ఇదేనా రాజకీయం?

### తెలంగాణకు ఏమీ ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలన్న కేసీఆర్

### కాంగ్రెస్ ప్రలోభాల వల్ల అధికారంలోకి వచ్చిందని విమర్శ

**సీకే న్యూస్ హైదరాబాద్ :** దర్యాప్తు సంస్థలను పంపించి కేంద్ర ప్రభుత్వం బెదిరిస్తోంది... ఇదేనా రాజకీయమం టూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నిప్పులు చెరిగారు. అయితే మోదీ లేదంటే ఈడీ అన్నట్లుగా బీజేపీ తీరు ఉందన్నారు. శనివారం చేవెళ్ల బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల లోక్ సభ సీటు నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పోటీ చేసిన వారు గతంలో మన పార్టీలోనే గెలిచారన్నారు. వారెవరో తెలియని సమయంలో మనం గెలిపించామ న్నారు. వారు పార్టీ ఎందుకు మారారో చెప్పాలని నిలదీ శారు. అధికారం, పదవి... దేని కోసం బీఆర్ఎస్‌ను వదిలి పెట్టారో చెప్పాలన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత హైదరాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేసుకున్నామ న్నారు. బీజేపీ పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగ లేదని విమర్శించారు. బీజేపీ పదేళ్ల కాలంలో తెలంగా ణకు ఒక్క నవోదయ పాఠశాల రాలేదని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రాలేదని మండిపడ్డారు. ఒక్క కాలేజీ ఇవ్వని బీజేపీకి మనం ఎందుకు ఓటు వేయాలి? అని నిలదీశారు. పెట్రోల్, డీజిల్ సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. తెలంగాణలో మోటార్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోదీ తన మెడపై కత్తి పెట్టినా మనం తగ్గలేదన్నారు. ఇప్పుడు మీటర్లు రావొద్దంటే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను



హామీలపై నిలదీయాలని సూచించారు. అన్ని లోక్ సభ స్థానాల్లో బీఆర్ఎస్ గెలవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. నాలుగు నెలలు
అయినా రైతుబీమా, రైతుబంధు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లలకు స్కూటీలు కొనిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు లూటీలు మొదలు పెట్టిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అన్ని పంటలను కొనుగోలు చేస్తామని చెప్పిందని... కానీ కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. పంటకు బోనస్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రలోభాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అంబేద్కర్ ముందుచూపు కారణంగానే తెలంగాణ సాకారమైందని కేసీఆర్ అన్నారు. రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 వల్ల తెలంగాణ వచ్చిందన్నారు. అందుకే రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని గుర్తు చేశారు.

# సీఎం జగన్ పై రాళ్ల దాడి...




### విజయవాడలో సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర

### సింగ్ నగర్ వద్ద రాయి విసిరిన ఆగంతుకుడు

### కంటి పైభాగాన బలంగా తాకిన రాయి

### వెంటనే చికిత్స చేసిన వైద్య సిబ్బంది

ఏపీ సీఎం జగన్ పై విజయవాడలో దాడి జరిగింది. సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర సాగిస్తుండగా, సింగ్ నగర్ వద్ద ఆగంతుకులు రాళ్లు విసిరాడు. సమీపంలో ఉన్న స్కూలు భవనం పై నుంచి దూసుకొచ్చిన ఒక రాయి సీఎం జగన్ ఎడమ కంటి పైభాగాన బలంగా తాకింది. వెంటనే స్పందించిన వ్యక్తిగత వైద్య సిబ్బంది సీఎం జగన్ చికిత్స చేశారు. ఆ తర్వాత నొప్పితో బాధపడుతూనే ఆయన మేమంతా సిద్ధం బస్సు యాత్ర కొనసాగించారు. కాగా, క్యాట్ బాల్ నుంచి విడిచిన రాయి వేగంగా దూసుకొచ్చినట్టు భావిస్తున్నారు. పోలీసులు స్కూలు భవనం పరిసరాల సీసీటీవీ ఫుటేజిని పరిశీలిస్తున్నారు. సీఎం జగన్ పర్యటిస్తున్న సమయంలో ఆ రోడ్డులో పలుమార్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిన సమయంలోనే దాడి జరిగిందని భావిస్తున్నారు. సీఎం జగన్ పక్కనే ఉన్న ఎమ్మెల్యే వెల్లంపల్లికి కూడా ఎడమ కంటి వద్ద గాయమైనట్టు తెలుస్తోంది.



# చర్లపల్లి జైల్లో డ్రగ్స్ కోసం తిరగబడ్డ ఖైదీలు




- చర్లపల్లి జైల్లో షాకింగ్ ఘటన
- సిబ్బందిపై తిరగబడ్డ డ్రగ్స్ కు అలవాటు పడ్డ ఖైదీలు
- ప్రత్యేక బ్యారక్ లోకి తరలించిన అధికారులు

**సీకే న్యూస్ హైదరాబాద్ :**చర్లపల్లి జైల్లో ఒక షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. జైల్లో ఉన్న సిబ్బందిపై కొందరు విచారణ ఖైదీలు తిరగబడ్డారు. డ్రగ్స్ కావాలని రచ్చ చేశారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వీరు సిబ్బందిపై తిరగబడ్డారు. విషయం తెలుసుకున్న జైలు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. ఆందోళన చేసిన విచారణ ఖైదీలను అదుపులోకి తీసుకుని ప్రత్యేక బ్యారక్ లోకి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అందరి బండారం బయటపెడతా

### తీహార్ జైలు నుంచి సుఖేశ్ చంద్రశేఖర్ మరో లేఖ విడుదల

- కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్‌లు జైల్లో సకల సదుపాయాలు పొందుతున్నారని వెల్లడి
- తీహార్ జైల్లో తమకు నచ్చిన వారికి పోస్టింగ్ ఇచ్చారని ఆరోపణ
- ఎలాంటి స్టేట్‌మెంట్ ఇవ్వవద్దని ఢిల్లీ మంత్రి తనను బెదిరిస్తున్నారన్న సుఖేశ్
- ఎవరు బెదిరించినా... నేతల బండారం బయటపెడతానని హెచ్చరిక



**సీకే న్యూస్ హైదరాబాద్ :** తీహార్ జైలు నుంచి సుఖేశ్ చంద్రశేఖర్ మరో లేఖను విడుదల చేశారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్‌లపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ముగ్గురు జైల్లో సకల సదుపాయాలు పొందుతున్నారని పేర్కొన్నారు. తమకు నచ్చిన వారికి తీహార్ జైల్లో పోస్టింగ్ ఇచ్చారని ఆరోపించారు. సత్యేంద్ర జైన్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న వ్యక్తికి బాధ్యతలు అప్పగించారన్నారు. జైలు అధికారి రావత్ తనను బెదిరించారని ఆరోపించారు. మూడు రోజులుగా జైళ్ల శాఖ మంత్రి కైలాశ్ గెహ్లాట్ అధికారుల ద్వారా తనను బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి స్టేట్‌మెంట్ ఇవ్వవద్దని తనపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. అయినప్పటికీ ఎవరు బెదిరించినా... భయపెట్టినా నేతల బండారం బయటపెడతానని లేఖలో పేర్కొన్నారు.

వివరాలు 2లో..

# లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్ అరెస్ట్ అక్రమం

- ఓ జాతీయ మీడియా సంస్థకు రేవంత్ రెడ్డి ఇంటర్వ్యూ
- ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీజేపీ కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయించిందని వ్యాఖ్యలు
- ఈ కేసులో ఏం జరుగుతోందో దేశమంతా చూస్తోందని వెల్లడి
- ఎన్నికల వేళ ఇద్దరు సీఎంలను అరెస్ట్ చేయడం దేనికి సంకేతమన్న రేవంత్



**సీకే న్యూస్ హైదరాబాద్ :** ఓ జాతీయ మీడియా సంస్థకు వచ్చిన ఇంటర్వ్యూలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాం కేసులో అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయడం అక్రమం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే బీజేపీ కేజ్రీవాల్ అరెస్ట్ కు పూనుకుందని ఆరోపించారు.
"ఈ కేసులో ఏం జరుగుతోందో యావత్ భారతదేశం గమనిస్తోంది. గత రెండేళ్లుగా

వివరాలు 2లో..

# చంద్రబాబు తరఫున నామినేషన్ వేయనున్న నారా భువనేశ్వరి...

- ఏపీలో మే 13న ఎన్నికలు
- ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల
- ఈ నెల 19న చంద్రబాబు తరఫున కుప్పంలో భువనేశ్వరి నామినేషన్



వివరాలు 2లో..

# తులసివనం వంటి తిరుపతిని గంజాయి వనం చేశారు

- తిరుపతిలో ఇవాళ బీజేపీ నేతలతో పవన్ కల్యాణ్ సమావేశం
- ఎన్నికల్లో కూటమి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ
- తిరుమల క్షేత్రానికి ఉన్న పవిత్రతను వైసీపీ మంటగలిపింది అంటూ ఆగ్రహం

వివరాలు 2లో..



# పాలేరు నా సొంతిల్లు.. కంటికి రెప్పలా కాపాడుకుంటా..!

- పాలేరుకు ఇద్దరు పీఏలు... కొత్త చరవాణి
- రెండు మండలాలకు ఒకరి చొప్పున నియామకం
- పాలేరు నా సొంతిల్లు.. కంటికి రెప్పలా కాపాడుకుంటా..!
- వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో
- సమస్య ఏదైనా నేరుగా నాకే ఫోన్ చేయొచ్చు
- అందుకోసం ప్రత్యేక చరవాణి ఏర్పాటు
- పాలేరు ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి పొంగులేటి





**కూసుమంచి :** "పాలేరు నా సొంతిల్లు... కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నా పైన ఉంది.... ఎంత పని ఒత్తిడి ఉన్నా ఇక నుంచి వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాను. మిగిలిన సమయాల్లోనూ అందుబాటులో ఉండేందుకు రెండు మండలాలకు ఒకరి చొప్పున ఇద్దరు పీఏలను నియామకం చేయిస్తా. ఈ ప్రక్రియ వారం రోజుల్లోనే అమలవుతుంది. పాలేరు ప్రజలకోసం ప్రత్యేకంగా కొత్త చరవాణి ద్వారా అందుబాటులో ఉండి ప్రతీ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతా" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో శనివారం వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం ఆయన ప్రసంగించారు.

**ఆ వివరాలు మంత్రి మాటల్లోనే....**

పాలేరు ప్రజల ఆశీస్సులు... దీవెనలతో ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిని అయిన నేను వారిని అంటిపెట్టుకునే ఉంటా...! మూడు నెలల పాలన హడావిడిగా గడిచిపోయింది. ఎన్నో సమస్యలు పరిష్కరించినప్పటికీ... పరిష్కారానికి నోచుకోనివి ఇంకా ఉన్నాయి. వాటన్నింటిని కూడా పరిష్కరించేందుకు కొత్త ప్రణాళికను రూపొందించాను. ఇక నుంచి పాలేరుకు ప్రత్యేకంగా ఇద్దరు పీఏలను నియమిస్తా. రెండు మండలాలకు ఒక్కరు చొప్పున 24గంటలూ అందుబాటులో ఉంచుతా. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మంచినీరు.. ఇలా సమస్య ఏదైనా అది వెంటనే పరిష్కారం అయ్యేలా వారు మీకు అందుబాటులో ఉంటారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తల కోసమే ప్రత్యేకించి కొత్త చరవాణిని అందుబాటులోకి తీసుకువస్తాను. కేవలం ఆ చరవాణిని మీ కోసమే వినియోగిస్తాను. ఏ సమయంలోనైనా ఆ చరవాణికి మీరు ఫోన్ చేసి నాతో మాట్లాడొచ్చు. నెలలో నాలుగు రోజులు, వారంలో ఒకరోజు పాలేరులో పర్యటించి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాను. ఏ నమ్మకంతోనైతే ఇక్కడి ప్రజలు నన్ను గెలిపించుకున్నారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోను.... అంటూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

# చలివేంద్రాలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు



**సీ.కే న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) ఏప్రిల్ 13:** మంథని మున్సిపల్ పరిధిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు స్మారకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. -మంథని బస్టాండ్ ఆవరణలో ప్రాథమిక సహకార సంఘం మరియు పాలకవర్గ చైర్మన్ కొత్త శ్రీనివాస్ఆధ్వర్యంలో ఏర్పాటుచేయగా, శ్రీపాద చౌక్ లో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రాలలోని మంచినీటిని త్రాగి ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు.

# టిప్పర్ డ్రైవర్ అతివేగంతో బాలుడు మృతి




**సీ.కే న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) ఏప్రిల్ 13:** సూర్యాపేట జిల్లా మఠం పల్లి మండలం రఘునాథపాలెం గ్రామ శివరులో రోడ్డు ప్రమాదం జరిగింది ప్రమాదంలో ఒకరు మృతి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతల పాలెం మండలం చింత్రియాల గ్రామానికి చెందిన చెడపంగు కృష్ణయ్య అతని కొడుకు పవన్ కుమార్ (09) సంవత్సరాలు తండ్రి మోటార్ సైకిల్ పై ఎక్కించుకుని మట్టంపల్లి నుండి చింత్రియాల గ్రామానికి వెళ్ళుచుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్ నెంబర్ %ూజూ-39 ు=% -7460 డ్రైవర్ మేఘావత్ పండు తండ్రి శ్రీను, నివాసం బంజర గ్రామం ఎరుపాలెం మండలం, ఖమ్మం జిల్లా అను వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ కు డీ కొట్టడం వలన మోటార్ సైకిల్ పై వెళుతున్న తండ్రి కొడుకులు క్రింద పడిపోగా పవన్ కుమార్ పై నుండి టిప్పర్ వెళ్ళగా నడుముకు, తలకు బలమైన గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయినాడు.తండ్రి కృష్ణయ్యకు స్వల్ప గాయాలు అయినవనీ ఇట్టి ఘటన పై ఎస్సై ఎం రామాంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పార్లమెంటులో తెలంగాణ ప్రజల వాణి వినిపించగలిగేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే.

**వేంసూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు ఎన్నికల సమావేశం.**



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్** ఖమ్మం పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎంపీ నాగేశ్వరరా వు ని మళ్ళీ ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరుతూ వేంసూర్ మండల గొర్ల రామమోహన్ రెడ్డి ఇంటి వద్ద జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎంపీ నామ నాగేశ్వరావు , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ మంచి సంప్రదాయాలు విలువలతో నాడు రాజకీయం చేస్తే నేడు విరుద్ధంగా పరిపాలన సాగుతుందని, పరస్పరం గౌరవించుకొనే పరిస్థితులకు భిన్నంగా నేడు రాజకీయాలు ఉన్నాయని అన్నారు

నాటి ప్రభుత్వములో ఏ పథకంలో రాజకీయ వివక్షతో ఆపలేదని గుర్తుచేశారు ధాన్యం బస్తాలపై 500 రూపాయల బోనస్ ను ఎగ్గొట్టడానికే ధాన్యం కొనుగోలుపై సమీక్షల పేరుతో ప్రభుత్వం కాలం వెళ్ళబుచుతుందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రజలు 6 గ్యారంటీలను ఇవ్వని ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఖమ్మం పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎంపీ నామ నాగేశ్వరరావు ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలిని కోరారు.

# భూమన అభినయ్ కే మేమంతా ఓట్లు వేస్తాం...

- భూమన అభినయ్ కృషి వల్లే వందేళ్ల నాటి భూ వివాదాలకు పరిష్కారం....
- మా ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేసిన భూమన అభినయ్ రుణం తీర్చుకుంటాం...
- ఇంటింటా ఎన్నికల ప్రచారంలో టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి సమక్షంలో ముక్తకంఠంతో ప్రకటించిన శెట్టిపల్లి వాసులు...



**తిరుపతి:** టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి శనివారం సాయంత్రం...వైఎస్సార్ సీపీ నాయకులు బత్తిన బాబు, రామకృష్ణ, బాల మురళి ఆధ్వర్యంలో స్థానిక శెట్టిపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఇంటింటికీ కర పత్రాలు అందజేసి, ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. భూమన కరుణాకర రెడ్డికి ఈ సందర్భంగా శెట్టిపల్లి వాసులు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ, మంగళ హారతులిస్తూ, తమ అభిమానాన్ని చాటారు. శెట్టిపల్లిలో వందేళ్లకు పైగా అపరిష్కృతంగా ఉన్న భూ వివాదం... తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ కృషి వల్లే పరిష్కారమైందని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. భూమన అభినయ్ చొరవతో రెవెన్యూ యంత్రాంగం సెక్షన్ 22ఏ ను ఎత్తేయడం జరిగిందని తెలిపారు. తమ ఉజ్వల భవిష్యత్ కు భూమన అభినయ్ బాటలు వేశారని, భూమన అభినయ్ కి ఎంత చేసినా మా రుణం తీరదన్నారు. ఈ ఎన్నికల్లో భూమన అభినయ్ కి ఓట్లు వేసే అవకాశం దక్కిందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, భూమన అభినయ్ కే ఓట్లు వేస్తామని భూమన సమక్షంలో ముక్తకంఠంతో ప్రకటించారు. భూమన కరుణాకర రెడ్డి వెంట ప్రచార కార్యక్రమంలో పాల్గొని, మద్దతు పలికారు. ఈ కార్యక్రమం లో మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యుడు మల్లి వెంకట రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, బండ్ల చంద్ర శేఖర్ రాయల్, శంకర్, గుణ, రమేష్, వై చెంచయ్య, ఎం చెంచయ్య, రాంబాబు, గురవయ్య, ప్రసాద్, పీ శ్రీదేవి, పార్ధు, వై గంగయ్య, పీడీ మునిరాజా, పీ నాగరాజు, కే కల్యాణ్, అశోక్, మణ్యం మునిరెడ్డి, కేఎమ్ సత్యా, ఆరె అజయ్ కుమార్, తాళ్లూరు ప్రసాద్, వంశీకృష్ణ, నాధముని, వెలకచర్ల గోపాల్ రెడ్డి, బొమ్మగుంట రవి, కంకణాల రమేష్ నాయుడు, మధు పెరుగు బాబు యాదవ్,అరుణ్ కుమార్,బొగ్గుల వెంకటేష్, బత్తల అరుణ్ యాదవ్, చందు రాయల్ పాల్గొన్నారు.

# తులసివనం వంటి తిరుపతిని గంజాయి వనం చేశారు

జన సేనాని పవన్ కల్యాణ్ తిరుపతిలో బీజేపీ నేతలతో సమా వేశమయ్యారు. సార్వత్రిక ఎన్నిక ల్లో కూటమి పార్టీలు అనుసరిం చాల్సి వ్యూహాలు గురించి చర్చించారు. తిరుపతి అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల్లో ఉన్న సమస్యల గురించి చర్చించారు. మూడు పార్టీలు కలిసి ఎన్నికల్లో సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన తిరుపతి-తిరుమల గురించి మాట్లాడారు. తిరుమల క్షేత్రానికి ఉన్న పవిత్రతను వైసీపీ ప్రభుత్వం, వారు ఏరికోరి నియమించుకున్న అధికారులు మంటగలిపిన తీరు శ్రీవారి భక్తులను మనోవేదనకు గురిచేసిందని అన్నారు. టీటీడీ నిధులను సైతం మళ్లించే కుట్రలకు తెరదీశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో కచ్చితంగా ధర్మ పరిరక్షణకు నడుం బిగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తులసివనం వంటి తిరుపతిని గంజాయి వనంగా మార్చేశారని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి నియోజకవర్గంలో వైసీపీ ముఠాలు చేస్తున్న అరాచకాలను అడ్డుకోగలిగేది జనసేన-టీడీపీ-బీజేపీ కూటమి మాత్రమేనని స్పష్టం చేశారు.

# అందరి బండారం బయటపెడతా

- మొదటి పేజి తరువాయి

34 ఏళ్ల సుఖేశ్ చంద్రశేఖర్ బెంగళూరువాసి. మద్యం కేసులో రాజకీయ నాయకులతో పాటు సుఖేశ్ చంద్రశేఖర్ పేరు కూడా వినిపిస్తోంది. ముఖ్యమంత్రి కొడుకుని అని, పీఎంవో అధికారిని అంటూ, సుప్రీంకోర్టు జడ్జిని అంటూ నమ్మించి రూ.200 కోట్లు మోసం చేసిన కేసులో సుఖేశ్ అరెస్టయ్యాడు. అతనిపై 15కు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ప్రస్తుతం మనీలాండరింగ్ కేసులో అతను జైల్లో ఉన్నాడు. గతంలోనూ ఆయన జైలు నుంచి లేఖ విడుదల చేశాడు. కవితతో తాను చేసిన వాట్సాప్ చాట్ స్క్రీన్ షాట్స్ అంటూ గతంలో విడుదల చేసి సంచలనం సృష్టించాడు.

# ఇకనైనా ఈ డ్రామాలు ఆపు జగన్!

సీఎం జగన్ బస్సు యాత్ర చేస్తుండగా, మార్గమధ్యంలో రోడ్డు పక్కన ఆయన కోసం ఓ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుడి కుటుంబం ఎదురుచూస్తుండడం, కృత్రిమ శ్వాస తీసుకుంటూ స్ట్రెచర్ పై ఉన్న ఆ రోగిని చూసి సీఎం జగన్ తన కాన్వాయ్ ని ఆపడం, ఆయన ఆ రోగి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితి పట్ల అధికారులకు ఆదేశాలు ఇవ్వడం తాలూకు ఓ వీడియోను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. నీ ప్రచారం పిచ్చి తగలెయ్యా అంటూ సీఎం జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. దిగజారుడు రాజకీయాల్లో నిన్ను కొట్టే వాడు దేశంలోనే లేడని నిరూపించావ్... ఇకనైనా ఈ డ్రామాలు ఆపు జగన్ అంటూ ట్వీట్ చేశారు.

# బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేయడమే నా లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని భూ స్థాపితం చేయడమే తన లక్ష్యమని ప్రకటించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఒక్క కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని.. రాష్ట్రాన్ని కల్వకుంట్ల ఫ్యామిలీ నాశనం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి వెనక కోమటిరెడ్డి బ్రదర్స్ ఉన్నారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భువనగిరిలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# చంద్రబాబు తరఫున నామినేషన్ వేయనున్న నారా భువనేశ్వరి...

:టీడీపీ అధినేత చంద్రబాబు చిత్తూరు జిల్లా కుప్పం నుంచి ఎనిమిదోసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగుతున్నారు. చంద్రబాబు తరఫున ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి నామినేషన్ వేయనున్నారు. ఈ నెల 18న ఏపీలో ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుండగా, ఆ మరుసటి రోజు (ఏప్రిల్ 19)న నారా భువనేశ్వరి నామినేషన్ వేయనున్నారు. ఆమె చంద్రబాబు నామినేషన్ పత్రాలను కుప్పంలో రిటర్నింగ్ అధికారికి సమర్పించనున్నారు.

ముగిసిన నిజం గెలవాలి యాత్ర

కాగా, నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర నేటితో ముగిసింది. చంద్రబాబు అరెస్ట్ అనంతరం మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శిస్తూ భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా నిజం గెలవాలి పేరుతో పర్యటనలు చేశారు. టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల చేయూతనిస్తూ, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు ప్రయత్నించారు.

కాగా, ఇవాళ ఉమ్మడి కృష్ణా జిల్లా తిరువూరులో నిజం గెలవాలి యాత్ర ముగింపు సభ నిర్వహించారు. ఇవాళ కూడా పలువురు టీడీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన భువనేశ్వరి, ముగింపు సభకు హాజరయ్యారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన రోజున ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. చంద్రబాబు జైల్లో ఉన్న ఆ 53 రోజులు ఎలా బతికానో తనకే తెలియదని వ్యాఖ్యానించారు. ప్రజల కోసం బతికే నాయకుడిని జైల్లో పెట్టారని అన్నారు. నిజం గెలవాలి అనే యాత్రను తనకు అప్పగించారని, ఈ యాత్ర ద్వారా అనేకమంది ప్రజలను కలిసే అదృష్టం దక్కిందని భువనేశ్వరి తెలిపారు.

## లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్ అరెస్ట్ అక్రమం

- మొదటి పేజి తరువాయి

ఈ కేసు నడుస్తోంది. సరిగ్గా ఎన్నికలు వచ్చేసరికి కేజ్రీవాల్ ను అరెస్ట్ చేశారు. మరో రెండు నెలల తర్వాత కేజ్రీవాల్ ను అరెస్ట్ చేస్తే ఏమైనా తేడా కనిపిస్తుందా? దేశంలో ఎన్నికల వేడి మొదలైందో, లేదో... వెంటనే ఇద్దరు సిట్టింగ్ ముఖ్యమంత్రులు హేమంత్ సోరెన్, కేజ్రీవాల్ లను అరెస్ట్ చేశారు. ఈ కేసు (లిక్కర్) చూస్తే ఓ టీవీ సీరియల్ లా సాగదీస్తున్నారు. అక్రమ నిర్బంధం మంచిది కాదు. ఈడీ వద్ద ఆధారాలు ఉంటే ఆ దర్యాప్తు సంస్థ రెండేళ్లుగా ఎందుకు మౌనంగా ఉంది? ఒకవేళ వాళ్ల వద్ద ఆధారాలేవీ లేకపోతే, సరిగ్గా ఎన్నికల సమయంలోనే ఎందుకు అరెస్ట్ చేశారు? ఈ ప్రశ్నలకు మోదీ గారు సమాధానం చెప్పాలి. మోదీ గారు తన ప్రభుత్వాన్ని నిలబెట్టుకునే క్రమంలో వ్యవహరిస్తున్న తీరు దేశానికి మంచిది కాదు. అవినీతికి పాల్పడిన వారిని కచ్చితంగా శిక్షించాల్సిందే. కానీ ఇప్పుడు దేశంలో ఏం జరుగుతోందో 140 కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు... ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రులను అరెస్ట్ చేయడం వంటి పరిణామాలు దేశానికి వన్నె తెస్తాయా?

అసలు, ఈ కేసులో కేజ్రీవాల్ పై ఉన్న ఆరోపణలు ఏంటి? అతడి పార్టీ గోవా, పంజాబ్ ఎన్నికల్లో ఖర్చు చేసేందుకు ఓ మద్యం వ్యాపారి నుంచి రూ.100 కోట్లు తీసుకున్నది అనే కదా! కానీ అదే మద్యం వ్యాపారి ఎన్నికల బాండ్ల రూపంలో బీజేపీకి రూ.400 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు ఇచ్చాడు! బీజేపీ వైట్ మనీ తీసుకుంది, వాళ్లు బ్లాక్ మనీ తీసుకున్నారు... అందులో ఏముంది తేడా? ఎలక్టోరల్ బాండ్ల విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో, ఏ పార్టీకి ఎవరు ఎంత ఇస్తున్నారనేది ప్రజలకు అన్నీ తెలుస్తున్నాయి. దేశవ్యాప్తంగా రూ.22,500 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లు రూపేణా కొనుగోలు చేస్తే... అందులో గత నాలుగేళ్లలో బీజేపీకి వెళ్లింది రూ.6,780 కోట్లు.

ఇటీవల రామమందిరం పూర్తవగానే, బీజేపీ గతంలో లేని విధంగా మరో విధంగా మాట్లాడడం మొదలుపెట్టింది. అవినీతికి పాల్పడే వారిని వదిలిపెట్టబోమని, కచ్చితంగా జైలుకు పంపుతామని మోదీ బాహాటంగా మాట్లాడుతున్నారు" అంటూ రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# ప్రజలందరి ఆశీస్సులుతో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారు

● ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .



సి.కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ గ్రామం లో శనివారం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఉపాధి హామీ కూలీలను మరియు గ్రామస్తులను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలను మరియు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన పథకాలను మహిళలకు వివరిస్తూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించినరు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కి సత్తుపల్లి నియోజకవర్గం నుండి ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలి అని కోరారు.కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తుంది అని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవ్వగానే కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే పథకాలు ప్రజలకు వివరించారు.

తెలంగాణ రాష్ట్ర%శీ% లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర%శీ% లో అభివృద్ధి జరుగుతుంది అని,ఖమ్మం జిల్లా మంత్రివర్యులు వల్ల సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు.అనంతరం ఉపాధి కూలీలతో కలిసి తట్టా, బుట్టా, పారా, పలుగు పట్టి ఎర్ర కండువా మేడలో వేసి మట్టి ని ట్రాక్టర్ లోకి మోసినరు.

ఈ కార్యక్రమం లో కల్లూరు మండలం, కల్లూరు పట్టణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి.

ఐ ఎన్ టి యు సి.



సి.కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగుల సమస్యల మీద కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు జే వి ఆర్ ఓసి ఆపరేషన్ మేనేజర్ దుర్గా ప్రసాద్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

100 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన జెవిఆర్ఓసి ఉద్యోగస్తులకు ప్రత్యేక బహుమతి ఇవ్వాలని ఎన్ మైనస్ వన్ ప్లే డే పద్ధతిని తీసివేయాలని ,ఇతర సమస్యల మీద జేవియర్ ఓసి ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీలు యెర్ర బట్టి విక్రమార్క క్రాంతి కుమార్ జాయింట్ సెక్రెటరీ యర్ర భాస్కర నాగ ప్రకాష్ ఫిట్ సెక్రటరీ రామారావు ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు చెన్నకేశవ, కోటి ఐవీ రెడ్డి అశోక్, నాగేందర్ ,అఫ్సర్ పాషా, సురేష్, నాగార్జున, లింగమూర్తి,సత్యనారాయణ, కిషన్ , బద్రు అవుల శ్రీను ఇతర ఐ ఎన్ టి యు సి ముఖ్య నాయకులు కార్యకర్తలు జె.వి.ఆర్ ఓసి ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సండ్ర వెంకట వీరయ్య.



సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.స్థానిక జవహర్ నగర్ లోని కృష్ణ మందిరంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో సండ్ర వెంకట వీరయ్య పాల్గొని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ నిర్వాహకులు సండ్ర వెంకటవీరయ్య ని శాలువాతో సత్కరించి ఆహ్వానించారు.

# నేను రాజకీయ నాయకున్ని తప్పకుండా రాజకీయం చేస్తా

● ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు




సి.కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) ఏప్రిల్ 13:పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ అభినందన సభ సందర్భంగా బ్రాహ్మణ సేవ సంఘం, పట్టణ బ్రాహ్మణ బంధువులు మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుని ఘనంగా సన్మానించారు.

అనంతరం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నేను ఒక రాజకీయ నాయకుడిని, రాజకీయాల్లో ఉన్నానని, మంచి పనుల కోసం తప్పకుండా రాజకీయం చేస్తానని అన్నారు. తన తండ్రి మృతి చెందిన నాటి నుంచి నేటి వరకు 25 సంవత్సరాల కాలంగా మాకు మా కుటుంబానికి అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై,నా కుటుంబం పై ఎన్ని రకాల దూషణలు చేసిన ప్రజాసేవలో అలాంటివి పడాల్సి వస్తుందని వాపోయారు. తాను మర్డర్లు చేయడానికో ఇతరులను కొట్టడానికో నా శక్తిని ఉపయోగించలేదని తెలిపారు.

నాకు ఓటు వెయ్యని వారు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. నేను ఒక టీచర్ ను కాదు, ఫిలాసఫర్ ను కాదు, రాజకీయ నాయకున్ని తప్పకుండా రాజకీయాలు చేస్తా అని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో తనతో పాటు కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిందని తెలిపారు.చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, ప్రతి ఒక్కరం చట్టం పరిధిలో ముందుకు పోవాలని సూచించారు. మంథని నియోజకవర్గ నుంచి ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందానని, నేటికీ మా తండ్రి అడుగుజాడల్లో నడవలేకపోతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

ప్రజలకు మా తండ్రి ప్రేమ, వాత్సల్యాన్ని పంచారని, అలా మా తండ్రి అడుగుజాడల్లో నడవడానికిప్రయత్నిస్తున్నానని అన్నారు. పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం తనతో పాటు తన కార్యకర్తలపై అనేక కేసులను పెట్టిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని ఎద్దేవా చేశారు. కానీ ఈ రాష్ట్ర ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని కాంగ్రెస్ పార్టీని ఆదరించారని అన్నారు. ఈ ప్రాంతం మంథని ముద్దుబిడ్డగా మంత్రి పదవిని చేపట్టానని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీలో తనకు మంత్రి పదవి దక్కిందని తెలిపారు. నేను చెప్పే మనిషిని కాదని, పనులను చేసి చూపించే మనిషినని అన్నారు. తాను చిన్నప్పటి నుంచి అధికారంను చూస్తున్నానని, మంథని ప్రజల ఆశీర్వాదం తో, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశంతో రాష్ట్రంలో మంచి నాయకునిగా ఉంటూ ప్రజాసేవలో తరిస్తానని అన్నారు.ఎల్లప్పుడూ మీ ఆశీర్వాదం ఉండాలని రాజకీయంగా నాపై ఎంతో మంది బురద చల్లుతారని, దాని ఎదుర్కోవడం నా బాధ్యత అని అన్నారు.

మంథని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడం కోసం తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అతి క్లిష్టంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లడానికి నాతో పాటు సహచర మంత్రులంతా కలిసి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంలో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నీటి కోసం అనేక ప్రయత్నాలను చేస్తున్నాం. శ్రీ పాద ఎల్లంపల్లి నుంచి మంథని ముత్తారంకు రెండు టీఎంసీల నీటిని, రాబోయే కాలంలో పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు చేసుకుంటే, మంథని పెద్దపల్లి ప్రాంతానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఐదు సంవత్సరాల కాలంలో పత్తిపాక రిజర్వాయర్ ను భగవంతుని ఆశీస్సులతో కడతామని తెలిపారు.

నేను ప్రభుత్వంలో ఉన్నాను, ఎవరికైనా చెడు చేయాలంటే నిమిషం పట్టదు, అది నా ధర్మం కాదని తెలిపారు. చిన్ననాటి నుంచి అధికారంలోనే ఉన్నాం. కొంతమందికి జీవితాంతం అధికారం ఉంటుందని ఆలోచనలు చేస్తారు. అధికారం ఉంటే పదిమందికి మేలు చేయాలని సూచించారు. అధికారం అందరికీ రాదు కొంతమందికి లభిస్తుంది. మంథని సరస్వతి కేంద్రం. ఈ ప్రాంత ముద్దుబిడ్డగా మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తాను. మంథని ప్రజల ఆశీర్వాదముతో ఈ రాష్ట్రానికి 40 వేల కోట్ల పెట్టుబడులను తీసుక రాగలిగామని అన్నారు. చట్టాన్ని నమ్ముకుని చట్టం పరిధిలో తప్పకుండా రాజకీయం చేస్తానని హితవు పలికారు.

# పార్లమెంట్ ఈవీఎం లు జిల్లా లోని నియోజకవర్గాలకుతరలింపు

● జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్



సి.కె న్యూస్:పార్లమెంట్ ఈవీఎంలను జిల్లా లోని నియోజకవర్గాలకు శనివారం తరలించారు శనివారం,ఒంగోలు లోని ఈవీఎం గోడౌన్ నందు జిల్లా కలెక్టర్ %ూూ% దినేష్ కుమార్ గారు జిల్లా కు సంబంధించిన అన్ని నియోజకవర్గ కు మొదటి రాండమైజేషన్ ద్వారా గుర్తించిన ఈవీఎం లను నెంబర్ల వారిగా పార్లమెంట్ కు సంబంధించిన ఈవీఎం లు బ్యాలేట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, %ఎఎ% ప్యాడ్స్ జిల్లా లోని ఒంగోలు, కొండేపి, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం, దర్శి, సంతనుతలపాడు, కు పార్లమెంట్ ఎన్నికలకు సంబందించిన ఈవీఎం లు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో %ణ=ూ% రామిశెట్టి శ్రీ లత, జిల్లా ఎలక్షన్ సెల్ సూపరంటెండ్ శ్రీనివాసరావు, %ఙూ% అశోక్ బాబు,రాజకీయ పార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతికుమార్, జిల్లా వైసీపీ పార్టీ ఎలక్షన్ రీప్రజెంటీటివ్, కాంగ్రెస్ రసూల్, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్, టీడీపీ కాలీషా బేగ్, %దీూ% యర్రయ్య, ఉపేంద్ర, రంగారావు, అన్ని మండలాల తాసిల్దార్లు, %ఙ% లు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు

# రూ. 3,03,850/- విలువ గల గంజాయి పట్టివేత.

● భద్రాచలం పోలీస్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 13,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఉత్తర్వుల మేరకు, భద్రాచలం, ఆర్టీసీ అవుట్ గేటు వద్ద శ్రీనివాస్ ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ విధులలో భాగంగా భద్రాచలం టౌన్ నైట్ పెట్రోలింగ్ చేస్తుండగా జుమ్మేరత్ రోడ్, బేగం బజార్, అఫ్జల్ గంజ్ ఏరియా, హైదరాబాద్ కు చెందిన 1) ప్రశాంత్ మాకడియా అను వ్యక్తి ఆర్టీసీ అవుట్ గేటు వద్ద అనుమానాస్పదంగా ఉండగా, అతని యొక్క లగేజ్ బ్యాగును తనికీ చేయగా దాని యందు గంజాయి ఉన్నట్టుగా గుర్తించి ప్రశ్నించగా, తాను మరియు తన ఏరియాలో నివాసం ఉండే విక్రమ్ సింగ్ ఇద్దరు జల్సాలకు అలవాటు జల్సాలకు డబ్బులు సరిపోకపోవటంతో ఎలాగైనా డబ్బులు సులువుగా సంపాదించాలనే ఉద్దేశంతో, ఒడిస్స రాష్ట్రం కు చెందిన పుష్ప అను గంజాయి వ్యాపారి గంజాయిని కొనుగోలు చేసి అక్రమ రవాణ చేసి, హైదరాబాద్ లో గుర్తుతెలియని వ్యక్తులకు అమ్మి డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో, ప్రశాంత్ మాకడియా అను వ్యక్తి హైదరాబాద్ నుండి బస్సులో బయలుదేరి, అర్థ రాత్రి సమయంలో భద్రాచలం చేరుకొని, రాత్రి సమయంలోనే నెల్లిపాక గ్రామానికి వెళ్లి సదరు పుష్ప ని నెల్లిపాక వద్ద కలిసి అతని వద్ద గల సుమారు 12 కేజీల బరువు గల 3 ప్యాకెట్లు తీసుకొని నా వద్ద గల లగేజ్ బ్యాగులో వేసుకొని నెల్లిపాక నుండి భద్రాచలం మీదుగా హైదరాబాదుకు వెళ్లి అక్కడ విక్రమ్ సింగ్ కు అట్టి గంజాయిని ఇవ్వడానికి తీసుకెళ్ళుతున్న క్రమంలో భద్రాచలం, ఆర్టీసీ అవుట్ గేటు వద్ద ప్రశాంత్ మాకడియా అను వ్యక్తిని పట్టుకోవడం జరిగింది. ఇట్టి పట్టుబడిన నిందితుడి వద్ద నుండి 12.154 కిలోల గంజాయి, ఒక సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. భద్రాచలం టౌన్ సిఐ సంజీవరావు కేసు నమోదు చేసి, గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన ప్రశాంత్ మాకడియా అను నిందితుదిని రిమాండ్ కు తరలించి, మిగతా వ్యక్తుల గురించి దర్యాప్తు చేపట్టడం జరిగింది.



# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

● అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న వారి టిప్పర్ లేనా అని అనుమానం



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఏప్రిల్ 13 బైక్ ను ఢీకొట్టిన టిప్పర్ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది వివరాలకు వెళితే మఠంపల్లి మండలం

రఘునాథపాలెం గ్రామ చివరన సబ్ స్టేషన్ దగ్గర బైకు ని టిప్పర్ ఢీకొట్టడం వలన బైకు మీద వస్తున్న తండ్రి కొడుకులకు ప్రమాదం జరిగింది.కొడుకు శరీర భాగాలు చిద్రమైపోయాయి స్పాట్ లో చనిపోయాడు.వారు చింతల పాలెం మండలం కిష్టా పురం గ్రామానికి చెందిన వారని వారు రఘునాథ పాలెం నుండి సొంత ఊరికి ప్రయాణమై వెళుతుండగా ఘటన జరిగిందనీ సమాచారం టిప్పర్ ఎవరిది ఎక్కడ నుండి వస్తుంది ఆ ఏరియాలో అక్రమ మట్టి తొలకం చేస్తున్న వారి టిప్పర్ లెనా అనే సమాచారం తెలియాల్సి ఉంది.

# భక్తులకు టికెట్ల, వసతి గదులను ఆన్లైన్ ద్వారా పొందొచ్చు.

జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 13. భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే ఉభయ దాతలు వి వి ఐ పి, వీఐపీ మరియు సామాన్య భక్తులకు టికెట్ల వివరాలు అలాగే వసతి కోసం గదులను కూడా ఆన్లైన్లో ఉంచామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు.

ఉభయ దాతల టికెట్లు–7,500, వి వి ఐ పి టికెట్లు 2,500, విఐపి టికెట్లు 2,000, సామాన్య భక్తులకు 1,000/–3,00/–150/–రేట్ల ప్రకారము అందుబాటు లో ఉంచామని దానికి సంబంధించిన వెబ్సైట్ https://bhadradritemple.telangana.gov.in ద్వారా టికెట్లు పొందవచ్చని ఆమె అన్నారు.

# పేద గిరిజన విద్యార్థి చదువు కోసం మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ చేయుత.

● మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద గిరిజన విద్యార్థికి టెట్ మరియు డి . ఎస్ సీ కోచింగ్ కోసం 44000/- వేల రూపాయలు అందజేత.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 13,మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద గిరిజన విద్యార్థి మడకం .సూరిబాబు టెట్ మరియు డి . ఎస్ సీ కోచింగ్ చదువు కోసం చైర్మన్ కొప్పుల మురళి చేతులు మీదుగా 44000/– వేల రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపకులు చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ 2015 వ సంవత్సరంలో మదర్ తెరిసా జన్మదినం సందర్భంగా చర్ల మండలం పూసుగుప్ప గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి మడకం సూరిబాబును దత్తత తీసుకోవడం జరిగినది. దత్తత తీసుకున్న నాటి నుండి సూరిబాబు చదువు కోసం అవసరం అయిన ఆర్థిక సహాయాన్ని అందిస్తూ డిగ్రీ, బి . ఎడ్, పీ జీ,పూర్తి చేయించడం జరిగినది. మారుమూల గ్రామం పూసుగుప్ప లో నిరుపేద కుటుంబంలో జన్మించిన సూరిబాబు కు చదువు కోవాలని కోరిక తపన ఉన్నా కూడా కొంత ఆర్థిక పరిస్థితి వలన ఇబ్బంది పడుతున్న సమయంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ సూరిబాబు ను దత్తత తీసుకొని అండగా నిలిచి నీ చదువు కోసం మేము అండగా ఉంటాం నువ్వు చదువుకో అని మానసిక ధైర్యాన్ని నింపి బరోసా ఇచ్చి సూరిబాబు చదువు సంబంధించి ఆర్థిక సహాయం ను నేటి వరకు అందిస్తూనే ఉన్నామని తెలిపారు.అలాగే నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన టెట్ మరియు డి . ఎస్సీ కోచింగ్ కోసం ట్రస్ట్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి 44000/–వేల రూపాయలను పేద గిరిజన విద్యార్థి మడకం. సూరిబాబుకు అందజేశామని తెలిపారు. అలాగే ఈ 44000 వేల రూపాయల లో 24000/– వేల రూపాయలు ట్రస్టు ద్వారా సభ్యుల నుండి విరాళాలు సేకరించామని అలాగే 20,000/– వేల రూపాయలు ఆనంద గోవర్ధన్ ఫౌండేషన్ శ్వేత, గోవర్ధన్ లు ట్రస్ట్ కు అందజేశారని తెలిపారు.



మేము అడగగానే స్పందించి ముందుకు వచ్చి పేద గిరిజన విద్యార్థి కోసం ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మీ అందరి సహకారం భవిష్యత్తులో కూడా మా ట్రస్ట్ కు ఉండాలని కోరారు. ట్రస్ట్ ఛైర్మెన్ కొప్పుల. మురళి పేద విద్యార్థి సూరిబాబు ని ఉద్దేశించి మాట్లాడుతూ బాగా కష్టపడి చదివి ఉద్యోగం సాధించి, పేద విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి, మరో 10 మందికి సహాయ పడాలని అభిలాషించారు. నిరుపేద గిరిజన విద్యార్థి సూరిబాబు తను చదువు కోసం ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కోమటిరెడ్డి. చైతన్య ,జిలకర.నాగరాజు బంధా సాయి కుమార్, బూరం నవీన్, గంగాధర సతీష్, గంగాధర, వెంకన్న , చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## అధికారులతో అడిషనల్ కలేక్టర్ సమావేశం.

బోర్డర్ చెక్ పోస్ట్ ను పరిశీలించిన అర్ డి ఓ.



**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** శనివారం తహసిల్దార్ కార్యాలయం సత్తుపల్లి నందు అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ మరియు ఇంచార్జి రెవిన్యూ డివిజనల్ అధికారి కల్లూరు , ఏఆర్ఓ అయిన డి. మధుసూదన్ నాయక్ సత్తుపల్లి నియోజకవర్గ తహసీల్దార్ లతో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశము నందు రాజకీయ పార్టీలు తమ సమావేశాలు ర్యాలీలు వాటికి సంబంధించిన అనుమతుల కొరకు రెండు రోజులు ముందుగానే దరఖాస్తును మీసేవ సువిధ పోర్టల్ అందు ధరఖాస్తు చేసుకోవాలి అని పోలింగ్ స్టేషన్ లలో ఉండవలసిన కనీస సదుపాయాలు, కొత్త ఓటర్ల నమోదు మరియు గత అసెంబ్లీ ఎలక్షన్ లో పోలింగ్ తక్కువ నమోదు అయిన పోలింగ్ కేంద్ర పరిధి లో ఓటర్ సర్వే విషయాల గూర్చి సమీక్ష జరిపారు మరియు గంగారం బోర్డర్ చెక్ పోస్ట్ ను సందర్శించి అక్కడున్న సిబ్బందికి ప్రతి వాహనమును క్షుణ్ణంగా పరిశీలించాలి అని చెప్పి తగు సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డి.మధుసూదన్ నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఇంచార్జి ,కె.యోగీశ్వర్ రావు, ఎమ్ ఆర్ ఓ,ఎం.ఎ.రాజు, ఎమ్ ఆర్ ఒ. వేంసూర్ జి.ప్రతాప్ పెనుబల్లి ఎమ్ ఆర్ ఓ, పి.సాంబశివుడు.కల్లూర్ ఎమ్ ఆర్ ఓ, వి.రవి కుమార్ తల్లడ ఎమ్ ఆర్ ఓ పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 3723 కేజీల నిషేధిత గంజాయి దహనం.

● 9 కోట్ల 31 లక్షల రూపాయల విలువ చేసే నిషేధిత గంజాయిని దహనం : ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 13,**
జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్లలో నమోదైన 55 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 3,723 కేజిల నిషేధిత గంజాయిని శనివారం హేమ చంద్రాపురం గ్రామ శివార్లలోని నిర్మానుష అటవీ ప్రాంతంలో పర్యావరణ కాలుష్య నియంత్రణా నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు .దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 9 కోట్ల 31 లక్షల రూపాయలు ఉంటుంది.జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు మరియు సభ్యులైన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేశారు .ముందుగా జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ స్టేషన్ల వారీగా కొన్ని భాగాలుగా విభజించిన గంజాయిని హెడ్ క్వార్టర్స్ నందు తూకం వేసి పరిశీలించారు. అనంతరం దహనం కొరకు సిద్ధం చేసిన మొత్తం గంజాయిని దగ్గర్లోని అటవీ ప్రాంతానికి తరలించి తగలబెట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్ డి పి ఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేశామని తెలియజేసారు .కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని,ఈ విధంగా ఆసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్ధాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజుతో డిఎస్పీలు రెహమాన్,సతీష్ కుమార్ మరియు డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ శ్రీనివాస్,ఆర్ఐలు,సీఐలు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఆదుకున్న వాడే నిజమైన స్నేహితుడు.



**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడుకు తోటి మిత్రులు సాయపడిన సంఘటన శనివారం సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో చోటుచేసుకుంది. కిష్టారం గ్రామంలో నివసిస్తున్నటువంటి పానం సతీష్ అనే వ్యక్తి అనారోగ్యంతో మంచానే ఉంటున్నటువంటి సతీష్ కి సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామ నివాసి అయిన శివ జయ ప్రకాష్ కిష్టారం నివాసి అటిక గణేష్ వారిద్దరి ద్వారా వారి స్నేహితుడు దుబాయిలో నివసిస్తున్నటువంటి కలసాని మధు ఆర్థిక సహాయంతో పానం సతీష్ కు 5000 రూపాయలతో రెండు రైస్ బ్యాగులు 20 కేజీల నూనె డబ్బా వారు తినటానికి కూరగాయలు అందించడం జరిగినది. వారు చేసిన సహాయానికి సతీష్ తల్లి సతీష్ భార్య కన్నీటితో వారికి కృతజ్ఞత తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమ శ్రీ చిట్టిమాల రేణుక ఈశ్వర్ ఉప సర్పంచ్ కొరకు నేను ధనుంజయ రావు గారు యూత్ లీడర్ పుచ్చకాయల లక్ష్మణ్ రెడ్డి, బోయ నరసరావు పాల్గొనడం జరిగినది ఈ సహాయం అందించిన వారికి మా గ్రామం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# ఎన్నికల సందర్భంగా అధికారులు పెట్టిన ఖర్చుల వివరాలు చెప్పాల్సిందే

ఎన్నికల ఖర్చులు అనగానే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ గెలుపు కోసం ఆస్తులు అమ్మి మరీ ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి పెట్టే కోట్ల రూపాయలు ఖర్చులు మనసులో మెదులుతాయి. ఐతే ప్రస్తుతం దీనికి కూడా చట్టపరమైన పరిమితులున్నాయి. అభ్యర్థులు తమకు నచ్చినంత డబ్బు ఎలక్షన్లలో ఖర్చు చేస్తామంటే నిబంధనలు అంగీకరించవు. కాండక్ట్ ఆఫ్ ఎలక్షన్ రూల్స్ 1961లోని రూల్ 90 ప్రకారం గరిష్ఠంగా ఎంత ఖర్చు చేయొచ్చో అంతకుమించి ఖర్చు పెట్టడానికి నిబంధనలు ఒప్పుకోవు. మన రాష్ట్రం విషయానికొస్తే ఇక్కడి అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు ఒక్కొక్కరు గరిష్ఠంగా నలభై లక్షల రూపాయల వరకు ఖర్చు చేయాడానికి అవకాశం ఉంది. దీన్ని అతిక్రమించి అదనంగా ఖర్చు చేస్తే ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123(6) ప్రకారం అవినీతిగా పరిగణిస్తారు. కానీ ఎన్నికల హడావిడిలో ప్రజలందరూ అభ్యర్థుల పెట్టిన ఖర్చులు వారికి కలిగిన లాభ నష్టాల గురించి తప్ప ప్రభుత్వ అధికారులు ఖర్చు చేసిన ప్రజాధనం గురించి అస్సలు పట్టించుకోరు.

ఈ ఏడాది లోక్‌సభతో పాటు కొన్ని రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘానికి బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం మూడు వందల కోట్ల రూపాయలకు పైగా కేటాయించింది. ఇదంతా ప్రజాధనమే. ఎన్నికల సందర్భంగా వాటి నిర్వహణ కోసం ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ అధికారులు కౌంటింగ్ సూపర్ వైజర్లు కౌంటింగ్ అసిస్టెంట్లు ఐడెంటిఫికేషన్ అధికారులు అటెండర్లు ఓటర్ ఫెసిలిటీస్ సెంటర్ ఇంచార్జులు పరిశీలకులు సెక్టోరియల్ అధికారులు వీడియో సర్వే లైన్స్ టీములు వీడియో వింగ్ టీములు, ఫ్లయింగ్ స్క్వాడ్ మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీలు, ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ బృందాలకు మాత్రమే కాకుండా అడ్వర్టైజ్మెంట్స్ పబ్లిసిటీ డొమెస్టిక్ ట్రావెల్ అలవెన్సులు కార్యాలయ ఖర్చులు టెలిఫోన్ టెలిగ్రాం ఖర్చులు ప్రైవేట్ వాహనాల అద్దెలు డ్రైవర్ క్లీనర్ ఖర్చులు భోజనాలు అల్పాహార ఖర్చులు స్టేషనరీ ఖర్చులు వీడియో గ్రాఫర్లకు మరియు వెబ్ కాస్టింగ్ ఖర్చులు టెంట్ హౌస్ ఖర్చులు ఇలా చాంతాడంత లిస్టు బయటకొస్తుంది. ఇది కాకుండా ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం అడుగడుగునా ఏర్పాటు చేసే చెక్ పోస్టులు ఫ్లయింగ్ స్క్వాడులు స్టాటిక్ సర్వైలెన్స్ టీములు అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు కేంద్ర పారామిలటరీ బలగాలు ఎన్నికల విధుల్లో పాల్గొనే రాష్ట్ర పోలీసుల భత్యాలు వాహనాలకు అయ్యే ఖర్చులు ఇలా ఎన్నెన్నో ఉంటాయి. మరి వీటికి లెక్కలు అడిగేవారు ఎవరు? ఎన్నికల ఖర్చులు అనగానే పోటీ చేసే అభ్యర్థుల ఆర్థిక బలాన్ని అంచనా వేయడమే పరిపాటిగా మారింది కానీ ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం అధికారికంగా చేసే ఖర్చుల మాటేమిటి? ఇవి కూడా ప్రజాధనం కిందకే వస్తాయి కదా. కానీ ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు పెట్టిన ఖర్చులకు లెక్కలు అడిగేవారు ఉండరు. దీనివలన కోట్ల రూపాయలు ప్రజాధనం కొంతమంది అవినీతిపరులైన అధికారుల జేబుల్లోకి వెళు_ంది. ఇలా అవినీతి పరులైన అధికారులు ఖర్చుల పేరిట తమ జేబులు నింపుకుంటే ఎలా అన్న ప్రశ్నకు సమాచార హక్కు చట్టం సమాధానం చెప్తుంది. ఎన్నికల సందర్భంగా అధికారులు చేసిన ఖర్చులకు లెక్కలు అందుబాటులో లేవని చెప్పిన ప్రభుత్వ అధికారులను సమాచార కమీషన్ హెచ్చరించిన కేసు వివరాలు ఒకసారి పరిశీలిద్దాం.

పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాకు చెందిన కే.పి.వి. నరసింహారావు 2009లో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో ఒక సమాచార దరఖాస్తు చేశాడు. 2001 సంవత్సరంలో జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా దోమకొండ మండల ఎంపీడీఓ కార్యాలయం అధికారులు పెట్టిన ఖర్చుల – చెల్లింపుల వివరాలకు సంబంధించిన రసీదులు ఇతర రికార్డులు తనిఖీ చేయడం సమాచార దరఖాస్తు యొక్క ఉద్దేశ్యం. దీనికి పౌర సమాచార అధికారి సదరు వివరాలకు దోమకొండ ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించమని నిర్లక్ష్య ధోరణితో సమాధానం ఇచ్చారు. దీనిపై దరఖాస్తుదారుడు జిల్లా పంచాయతీ కార్యాలయంలో మొదటి అప్పీలు దాఖలు చేసినా మొదటి అప్పీలెట్ అధికారి నుండి కూడా ఎలాంటి సమాధానం అందకపోవడంతో దరఖాస్తుదారుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్ ను ఆశ్రయించాడు. ఈ కేసు 2012 జూన్ 20వ తేదీన పిలుపుకు వచ్చింది. దరఖాస్తుదారుడు పౌర సమాచార మరియు మొదటి అప్పీలేట్ అధికారులు ముగ్గురూ హాజరైన సందర్భంగా ఈ కేసును విచారించిన రాష్ట్ర సమాచార కమిషనర్ పి.విజయబాబు సమాచారం ఇవ్వకపోవడానికి కారణం అధికారుల యొక్క తీవ్రమైన నిర్లక్ష్యమే కారణం అని గుర్తించారు. విచ్చలవిడిగా ఖర్చులైతే పెట్టారు కానీ ఎలాంటి రసీదులు రికార్డులు ఉంచలేదు. సరైన రీతిలో ఖర్చు చేసి ఉంటే తప్పకుండా దాని తాలూకు రికార్డులు కూడా అందుబాటులో ఉంటాయి. ఈ విషయాన్ని గమనించిన కమీషనర్ ఎన్నికల్లో అధికారులు చేసిన ఖర్చులకు సంబంధించిన రికార్డులు రెండు వారాల్లో దరఖాస్తుదారుడికి చూపించాల్సిందేనని సంబధిత అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇలాంటి తీర్పులు ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారీతనాన్ని పారదర్శకతని పెంపొందిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ కేసులో గమనించాల్సిన విషయం ఏమిటంటే ఎన్నికల ఖర్చుల వివరాలను సమాచార హక్కు చట్టం కింద బయట పెట్టాలని ప్రయత్నం చేసిన దరఖాస్తుదారుడు ప్రకాశం జిల్లాకు చెందిన విశ్రాంత ఎంపీడీఓ కావడం విశేషం. పౌరులు ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థుల అవినీతిపైనే కాకుండా అధికారులు చేసే విచ్చలవిడి ఖర్చులు, పొంతనలేని వివరాలపై కూడా ఒక కన్నేసి ఉంచాలి. సమాచార హక్కు చట్టం ద్వారా అధికారులు పెట్టిన ప్రతి పైసాకు లెక్కలు అడగడానికి సిద్ధంగా ఉన్నప్పుడే ప్రజాధనం వృధా కాకుండా అడ్డుకోవచ్చు.

(అప్పీలు సంఖ్య 2883/ఐసి-%×××%/2010 తేదీ 23/06/2012 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ పి.విజయబాబు ఇచ్చిన తీర్పు ఆధారంగా)



గంగాధర కిశోర్ కుమార్
అంతర్జాతీయ మానవ హక్కులు మరియు నేర నిరోధక సంస్థ శాశ్వత సభ్యులు & ఆర్టీఐ కార్యకర్త
సెల్ నెం: 9652980975

## మొక్కంపాడు తండా గ్రామం లో నాభిశిల ప్రతిష్ట



**సీ కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి...ఏప్రిల్ 13,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం మొక్కంపాడు తండా గ్రామం లో నాభిశిల ప్రతిష్ట మహోత్సవం అంగరంగవైభవంగ జరిగింది.

నాభిశిలా, పోతురాజు ముత్యాలమ్మ ,విగ్రహల ప్రతిస్థాపన ఘనంగా నిర్వహించారు. అజయ్ సాయిచక్రి శర్మ పూజారి పూజారుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణలతో ప్రతిష్ట మహోత్సవంను దిగ్విజయంగా నిర్వహించారు...

మహిళలు పెద్దసంఖ్యలో ప్రత్యేక పూజలు చేసారు కార్యక్రమానికి గ్రామస్థుల బంధువులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున హజరఅయ్యరు. గ్రామంలో అద్యాత్మిక శోభ సంతరించుకుంది , నాయకులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు పూజల అనంతరం మొక్కంపాడు తండా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## రాజ్యాంగం రక్షణకు బిజెపిని ఓడించాలి. -సిఐటియు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 13,**
భారత రాజ్యాంగం రక్షణ కోసం బిజెపిని ఓడించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి కార్మికులకు మృతి చేశారు సిఐటియు ఆధ్వర్యంలో సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా హమాలి యూనియన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ నాయకులు నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో బ్రహ్మాచారి మాట్లాడారు బిజెపి అనుసరిస్తున్న మనువాద భావజాలంతో రాజ్యాంగానికి ప్రమాదం వచ్చిందని 400 ఎంపీ సీట్లు గెలిపిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని మను ధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా అమలు చేస్తామని బిజెపి పార్లమెంటు సభ్యులు బహిరంగంగా ప్రకటిస్తున్నారు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు ప్రజాస్వామికి హక్కుల పైన కేంద్ర బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తుందని సిఐటియు విమర్శించింది బిజెపి పాలనలో అవినీతి చట్టబద్ధం చేయబడిందని అందుకు ఎన్నికల బాండ్లు అనే పథకమే నిదర్శనమని సిఐటియు పేర్కొన్నది కులం మతం సామాజిక ఆర్థిక అనుచవేతలు బిజెపి పాలనలో తీవ్ర రూపం దాల్చాయని సిఐటియు పేర్కొన్నది అంటరానితనానికి వ్యతిరేకంగా ఆర్థిక సామాజిక సాంస్కృతిక సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషిని నేటి తరమంతా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు భారతదేశంలో ఆర్థిక అసమానతలు రోజు రోజుకి తీవ్రమవుతు న్నాయని సంపద కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీ కరించ బడుతుందని సిఐటియు పేర్కొన్నది భూములు పరిశ్రమలు సహజ వనరులు ప్రభుత్వం ఆధీనంలో ఉండాలని రాజ్యాంగ మౌలిక స్వరూపానికి వ్యతి రేకంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల సకల సంపదను ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతుందని విమర్శించారు ప్రభుత్వ రంగాన్ని బలహీన పరచటం ద్వారా భవిష్యత్తు తరాలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తుందని పేర్కొన్నారు నిరుద్యోగం తీవ్రమైన సమస్యగా ముందుకొచ్చిందని ఎందుకు బిజెపి ప్రభుత్వం అనుసరించిన కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలే కారణమని సిఐటియు పేర్కొన్నది రిజర్వేషన్లు సైతం రద్దు చేస్తామని బాహాటంగా ప్రకటిస్తున్న బిజెపిని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓడించటమే అంబేద్కర్ ఇచ్చే నివాళి అని పేర్కొన్నారు సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ మతోన్మాదం బిజెపి కార్మిక హక్కులపై దాడి చేస్తుందని కార్మిక చట్టాలను రద్దు చేస్తుందని విమర్శించారు కార్మిక హక్కులు ఉండాలంటే బిజెపిని ఓడించాలని కృప చేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు సభలో చెన్నుపాటి హమాలి యూనియన్ సిఐటియు నాయకులు సాయి శ్రీను సత్యం నాగయ్య వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## ఒంగోలు మన వాసన్నా ఎన్నికల ప్రచారం



**సీకే న్యూస్** :మన ఒంగోలు మన వాసన్న కార్యక్రమంలో బాలినేని ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 21వ డివిజన్ లో మాజీ మంత్రివర్యులు మరియు ఒంగోలు సభ్యులు శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి మన ఒంగోలు మన వాసన్నా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ లోని నాయకులు కార్యకర్తలు వాసన్నా అభిమానులు ఘన స్వాగతం పలికారు అనంతరం వాసన్నా ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ ఇప్పుడు వాడికి డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగవలసిన పని గురించి తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలియజేశారు ఆ మిగిలిన పనులను పూర్తి చేయటానికి నాకు మరో అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా గౌరవనీయులైన మన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ జగన్మోహన్ రెడ్డి నవరత్నా పథకాలను అక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వాసన్నా మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి 5 ఏళ్లలో జనరంజిక పాలన అందించారని కొనియాడారు. గ్రామ సచివాలయం వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచి ఉన్నాడు. ఇంటి వద్దకే అందిస్తున్న సంక్షేక పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి మాత్రమే అని అన్నారు సంక్షేకం అభివృద్ధి రెండు కళ్ళుగా వాళ్లేనా అందిస్తుందని తెలిపారు. ఒంగోలులో ఐదేళ్ల ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ఎన్నో అడ్డంకులు ఎదురైనా టిడిపి నేతలు ఎన్నో కుట్రలు పండిన నగరంలో 25వేల ఇళ్ల పట్టాలు అందించామని తెలిపారు. 2024 గెలిచిన తర్వాత 25 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తామని భరోసా కల్పించారు. రానున్న ఎలక్షన్ లో మరొకసారి టిడిపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్ లోని ప్రతి ఇంటికి వెళ్లి నవరత్నా పథకాలను గురించి వివరిస్తూ అలాగే సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.

- రాజ్యాంగాన్ని మార్చాలనే బిజెపిని ఓడించాలి.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 13,**భారత రాజ్యాంగం ఎదురవుతున్న సవాళ్లు అనే అంశం పై భద్రాచలం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యం లో సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లిసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని, దాని మౌలిక స్వరూపాన్ని మార్చాలని తీవ్ర ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించి, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన సదస్సు జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజా స్వామ్యానికి, పౌర హక్కులకు భంగం కలిగించే విధానాలను బిజెపి అనుసరిస్తుందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో అనేక తిరోగమన నిర్ణయాలు తీసుకుందని, ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఒకపక్క అంబేద్కర్ ను పొగుడుతూనే లక్ష్యాలకు, ఆశయాలకు తూట్లు పొడుస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యం అంటేనే అంబేద్కర్ అని అటువంటి ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇవ్వాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. బిజెపి మంత్రులు, ముఖ్యమంత్రులు సైతం భారత రాజ్యాంగం మా ప్రామాణిక గ్రంథం కాదు అని నిస్సిగ్గుగా ప్రకటించారని అన్నారు. భారత రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని, మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకురావాలని బిజెపి కుట్రలు చేస్తుందని విమర్శించారు. భారతదేశాన్ని హిందూ దేశంగా తయారు చేయాలని బిజెపి గురువైన ఆర్ఎస్ఎస్ సంస్థ అంతర్గత నిర్ణయం అని, దాన్ని బహిరంగంగా బిజెపి అమలు చేస్తుందని అన్నారు. ఇప్పటికే రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ అనేక ప్రజావ్యతిరేక, ప్రమాదకర నిర్ణయాలు బిజెపి ప్రభుత్వం తీసుకున్నదని అన్నారు.

ముఖ్యంగా బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 150 ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పే నిర్ణయం తీసుకుందని విమర్శించారు. ఏ సమాజమైనా ముందుకు పోవాలి అంటే పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధి కీలకమని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక పరిశ్రమమైన నెలకొల్పిందా అని ప్రశ్నించారు. మరి పరిశ్రమలు స్థాపించకుండా, కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా, ఉన్న పరిశ్రమలను బాగు చేయకుండా చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు ఎక్కడ నుండి వస్తాయని ప్రశ్నించారు? ఉపాధి అవకాశాలు లేక యువత చెడు మార్గాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

బిజెపి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పిందని విమర్శించారు. అలాగే వ్యవసాయక అభివృద్ధి అనేది బిజెపి ఎజెండాలోనే లేదని అన్నారు. చట్టాలను తీసుకువచ్చి రైతాంగానే నట్టేట ముంచిందని విమర్శించారు. గిట్టుబాటు ధరలు అమలు చేయకుండా, నిర్బంధాల ప్రయోగించిందని అన్నారు. సాగునీటి వనరులు వినియోగంలోకి తీసుకురాకుండా, కొత్త ప్రాజెక్టులు కట్టకుండా, ఉన్న సాగునీటి వనరులను వినియోగించ కుండా వ్యవసాయం ఎలా అభివృద్ధి అవుతుందని అన్నారు. రైతుపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వ్యవసాయ కూలీలు ఎలా జీవనం సాగిస్తారని ప్రశ్నించారు?

ఇటువంటి ప్రమాదకర నిర్ణయాలను ప్రశ్నిస్తున్న ప్రజలపై " ఉపా" లాంటి ప్రమాదకర చట్టాలను ప్రయోగిస్తున్నారని విమర్శించారు. భారతదేశానికి స్వాతంత్రం రాకపూర్వమే సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడ్లు గా తీసుకువచ్చి కార్మిక హక్కులను కాల రాసే నిర్ణయాలు బీజేపీ తీసుకున్నదని అన్నారు. ఈ కార్మిక కోడ్ల వలన పోరాడే శక్తి, ఉద్యమించే అవకాశం లేకుండా చేసిందని అన్నారు. ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడుతున్న కవులు, కళాకారులపై ప్రమాదకర చట్టాలను మోపి నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని విమర్శించారు.

ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో 400 పార్లమెంటు సీట్లు బిజెపికి గెలిపించాలని కోరుతున్నారు అని అన్నారు. అంటే అర్థం ఏమిటి? అంటే భారత రాజ్యాంగాన్ని మార్చాలన్నా? మరి ఇతర ప్రమాదకర, ప్రజావ్యతిరేక చట్టాలు తీసుకురావాలన్నా పార్లమెంటులో 2/3 మెజారిటీ అవసరం ఉందని, అందుకు అనుగుణంగా 543 పార్లమెంటు స్థానాలలో 400 పార్లమెంటు స్థానాలు బిజెపి ఇవ్వాలని కోరుతున్నారని విమర్శించారు. ఈ విషయాలను ప్రజలందరూ చైతన్యవంతంగా అర్థం చేసుకోవాలని కోరారు. చైతన్యవంతంగా బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. తన మనవాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువచ్చి, తిరోగమన విలువల వైపు భారత సమాజాన్ని నడిపించాలని బిజెపి కలలకు అంటుందని అన్నారు . ఇది పౌర సమాజం అర్థం చేసుకోవాలని మన భారతదేశం లౌకిక దేశం అని, ప్రజాస్వామ్య దేశం అని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని అన్నారు. ముఖ్యంగా భారత రాజ్యాంగం కి సవాళ్లు ఎదురవుతున్నాయని ఈ ఈ పెను సవాళ్లను భారత ప్రజలందరూ సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఒకపక్క అంబేద్కర్ ని పొగుడుతూనే అంబేద్కర్ లక్ష్యాలను, ఆశయాలను తుంగలో తొక్కుతున్న ఈ ప్రమాదకర నిర్ణయాలను ప్రజలు చైతన్యవంతంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు

భారతదేశ ప్రజల మైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద ,లౌకిక, ప్రజాస్వామ్య ,గణతంత్ర రాజ్యముగా నిర్మించు కోవడానికి పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలలో స్వేచ్ఛను , అంతస్తులోనూ అవకాశాల లోనూ సమానత్వమును , చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును జాతి ఐక్యతను ,అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభాతృత్వాన్ని పెంపొందించు టకు సత్యా నిష్టాపూర్వకముగా తీర్మానించుకొన్న భారత రాజ్యాంగానికి ఎదురవుతున్న ఈ సవాళ్లను తిప్పుకొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు బి బి జి తిలక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు ఎన్ లీలావతి పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి యు జ్యోతి ఎన్ నాగరాజు కోరాడ శ్రీనివాస్ ఎస్ భూపేంద్ర పార్టీ సీనియర్ నాయకులు ఎంవి ఎస్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించడమే కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లుకు ఇచ్చే ఘన నివాళి.

- కాపుల వర్ధంతి సభలో నాయకుల ఉద్ఘాటన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 13,**
క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించడమే అమరజీవి కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లు మనం ఇచ్చే ఘన నివాళి అని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి నర్సారెడ్డి లు అన్నారు.
అమరజీవి కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లు గారి 9వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా కాపుల చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లు పేదలు, కార్మికుల సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మించారని అన్నారు. సామాజిక సమస్యల పైన ఆయన పని చేశారని గుర్తు చేశారు. కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ విధానాలకు లోబడి నిస్వార్థంగా, నిజాయితీగా కడవరకు ఎర్ర జెండా నీడలోనే సాగారని అన్నారు. నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజా, కార్మిక ,రైతాంగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని, ఎలక్ట్రోరల్ బాండ్స్ పేరుతో లంచాలు తీసుకొని కార్పొరేట్లకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తోందని ఆ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లి బిజెపిని ఓడించడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.నేడు పార్టీ ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులలో క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై ప్రజలను కదిలించి ప్రజా ఉద్యమాలు నిర్వహించి పార్టీని క్షేత్రస్థాయిలో నిర్మించాలని అదే కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లు కు మనం ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ వర్ధంతి సభలో పార్టీ సీనియర్ నాయకులు బి జి తిలక్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, లీలావతి పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి యు జ్యోతి, ఎం నాగరాజు, ఎస్ . డి.ఫిరోజ్, ఎస్ భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, నాయకులు ఎం వి ఎస్ నారాయణ, కాపుల లక్ష్మి ,డి కనక శ్రీ, డి జానకమ్మ,కాపుల దుర్గారావు, రాయల వెంకటేశ్వర్లు, చాట్ల శ్రీనివాస్, అప్పారి రాము తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ కార్యకర్తకు కాంగ్రెస్ అండగా వుంటుంది:ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించి ఆలేరు సత్తా చాటాలి...ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 13** యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఫంక్షన్ హాల్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకై ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అప్పుల ఊబిలో ముంచిన బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు కాకతప్పదని అన్నారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాకారాన్ని నెరవేర్చిన సోనియమ్మ కు మనమంతా ఋణపడి ఉండాలని సూచించారు.నూతన ప్రభుత్వం లో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేసుకున్నామని త్వరలో మిగిలిన ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేస్తామన్నారు.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి ఎంపిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఘనంగా యువనేత భీమగోని సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలు



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 13 :**మండలంలోని కొలనుపాకలో యువ నేత భీమగోని సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలను గ్రామంలోని యువకులు ఘనంగా నిర్వహించారు.
సందర్భంగా కేక్ కట్ చేసి సంతోష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
అనంతరం యువ నేత సంతోష్ గ్రామంలోని వృద్ధులకు పండ్లు, ఆర్థిక సాయం మరియు పలువురికి బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరం: డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు





- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలి..
- రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల తరహాలో, కేంద్రంలో రాహుల్ గాంధీ ఐదు గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కాంగ్రెస్ మేనిఫెస్టో విప్లవాత్మకం
- ఏడాదికి పేద మహిళకు లక్ష రూపాయలు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం
- కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టో చూసి ప్రజలు తమ ఓటును కాంగ్రెస్కు వేసేలా నిర్ణయం తీసుకోవాలి
- రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పాలన నిర్ణయాలు అభినందనీయం
- ఈ ఎన్నికల్లో %=ుX% కార్యకర్తలు, మేధావులు విద్యావంతులు కాంగ్రెసును గెలిపించాలి..
- దేశానికి గాంధీ కుటుంబ త్యాగం మరువలేము
- కాంగ్రెస్ బలహీనమైతే దేశం బలహీనం అవుతుంది
- కాంగ్రెస్ తోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైంది

**సి కే న్యూస్సంపత్) ఏప్రిల్ 13:** కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కొనసాగాలంటే భువనగిరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి, రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించేందుకు మేధావులు, విద్యావంతులు కృషి చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు.భువనగిరి లోని పెన్షనర్స్ భవనంలో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి,ప్రేమ సేవా సదన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అధ్యక్షతన శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డినీ గెలిపించి ,కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానినీ చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఐదు జాతీయ గ్యారెంటీ పథకాల్లో పేద మహిళలకు, రైతులకు, యువకులకు, శ్రామికులకు, విభిన్న కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి పేద మహిళకు ఏడాదికి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం అనేది కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్రం తెస్తే, జవహర్ లాల్ నెహ్రూ దేశ ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయకరణం చేయగా, రాజీవ్ గాంధీ దేశానికి టెక్నాలజీనీ పరిచయం చేశారన్నారు. సోనియాగాంధీ సమాచార హక్కు చట్టం తీసుకురాగా,ఇదే తరహాలో రాహుల్ గాంధీ పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఐదు గ్యారెంటీ పథకాలు అమలు చేయడం అభినందనీయం అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా,ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు.దేశ సమగ్రతను,దేశభక్తి,బహుళ జాతుల సంస్కృతులను,లౌకికవాదం, సమానత్వం రక్షించబడాలంటే, దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నాయన్నారు.కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విజన్ ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు.కావున ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్ సభ స్థానాలు గెలిచే బాధ్యత తీసుకోవాలన్నారు.కాంగ్రెస్ హాయాంలోనే లోక్ పాల్ చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం,గృహహింస చట్టం,పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు.ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసేందుకు ఆర్టిఐ కార్యకర్తలు నిత్యం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టిఐ చట్టం వచ్చిన తర్వాత సామాన్యుల గౌరవం పెంచిందని, గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని, ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 140 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు.సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఈ రోజు పేర్కొనడం హర్షనీయమన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే ఆర్టిఐ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణం అన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని, దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన కోరారు.సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని,ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. దీనిని మేధావి వర్గం ఆలోచన చేసి, తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రమాద కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండాలంటే, ఆర్టీఐ కార్యకర్తలు కీలకమని, త్వరలోనే భువనగిరి నియోజకవర్గంలో ఆర్టిఐ కార్యకర్తలతో భారీ సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మాజీ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్, పంచాయత్ రాజ్ ఎం ఏ కరీం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన తర్వాత అధికారుల్లో అవినీతి తగ్గిగిందని, చట్టం అమలుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి ,పారదర్శకత కు తొడ్పాటు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, దళిత వేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య ,అజాద్ హింద్ పౌజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఏ ముజీబ్ ,మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకవరం మోహన్ రావు, ఆర్ టీ ఐ నాయకులు సురేష్ ,బాల స్వామి వై . హేమలత ,డబ్బేటి సోంబాబు జహంగీర్,చెదే మహేందర్, పోతు గంటి సంపత్ కుమార్,చింతకింది వెంకటేశ్వర్లు,బాబు,కుడుదుల యాదగిరి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంటు మెంబర్ గా భారీ మెజార్టీతో శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి.

- బిజెపి పార్టీ బిఆర్ఎస్ పార్టీ రెండు ఒకటే.
- ఈ రెండు పార్టీలను ఓడించి బొంద పెట్టాలి.
- ముఖ్య కార్యకర్తల మీటింగ్ లో పాల్గొన్న ఆత్మకూరు జడ్పిటిసి.
- మరియు దుప్పెల్లి గ్రామం యూత్ అధ్యక్షులు పలుసం స్వామి గౌడ్.



సీకె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 13. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఫంక్షన్ హాలులో.

భువనగిరి పార్లమెంటు విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో.

సభాధ్యక్షులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో విశిష్ట అతిధులు భువనగిరి పార్లమెంటు కోఆర్డినేటర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.

పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ పార్టీ తెలంగాణను అప్పుల పాలు చేసిందని కెసిఆర్ కుటుంబం మాత్రమే లక్షల కోట్లు సంపాదించుకుందని. బడుగు బలహీన వర్గాలను నిలువెత్తున ముంచిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని అన్నారు మోడీ పాలనలో పది సంవత్సరాలు దేశ ప్రజలను మోసం చేస్తూ మాయమాటలతో కాలయాపన చేసిన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ కార్యకర్తలు ఒక సైనికుల ప్రచారం చేసి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు బూతు అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు పాల్గొని ఈ సభను దిగ్విజయం చేసినారు.

# మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలి.

రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ మరియు జిల్లా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 13,
భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల మండల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం లో ముఖ్య అతిథులు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మరియు రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ పోదెం వీరయ్య పాల్గొన్నారు.
అనంతరం వారు మాట్లాడుతూ బలరాం నాయక్ ఎంపీగా,కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి రోడ్ సౌకర్యం మరియు ఆస్పత్రిల నిర్మాణం, వంతెనలు, కొత్త గ్యాస్ కనెక్షన్లు, వెనుకబడిన ఈ ఏజెన్సీ ప్రాంతానికి అభివృద్ధి పథంలో నడిపించిన బలరాం నాయక్ ని మళ్ళీ ఒక్కసారి అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని వీరయ్య పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ,పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ దుర్గ ప్రసాద్,సీనియర్ నాయకులు చింతిరియాల రవి,మండల పార్టీ అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి,సత్యనారాయణ చౌదరి,మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరైనారు...

# జగనన్న ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం -మద్దిల గురుమూర్తి.

- పనిచేసే ప్రభుత్వానికి ఓటేయండి -కిలివేటి సంజీవయ్య
- కురుగొండలో తొలిరోజు ప్రచారంలో కదం తొక్కిన వైసిపి శ్రేణులు




సీ కే న్యూస్:సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండలం కురుగొండ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ అభ్యర్థి కిలివేటి సంజీవయ్యతో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ అభివృద్ధి లేదని ప్రతిపక్షాలు విషప్రచారం చేస్తున్నాయని ఆయన అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం సుమారు రూ.6 వేల కోట్ల రూపాయలతో గ్రామ సచివాలయాలు నిర్మించి ప్రజల ముంగిటకే అన్ని సేవలు అందించడం అభివృద్ధి కాదా అని ఆయన ప్రతిపక్షాలను ప్రశ్నించారు. అలాగే సంజీవయ్య మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజల కోసం నిలబడ్డామని.. మృత్యువును సైతం ఎదుర్కొన్నామని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతులకు కనీస గిట్టుబాటు ధర కూడా రాలేదని ఈరోజు రైతులు తమ ధాన్యాన్ని 22 వేల నుండి 24 వేల వరకు అమ్ముకుని సంతోషంగా ఉన్నారని తెలియజేసారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వానికి ఇప్పటి తమ ప్రభుత్వానికి తేడా గమనించాలని కోరారు. నిత్యం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని, సూళ్లూరుపేట శాసనసభ్యుడిగా సంజీవయ్యని తిరుపతి ఎంపీగా గురుమూర్తిని ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అండగా ఉంటాం అభివృద్ధికి పాటు పడతాం

- ఆత్మీయ సమావేశంలో ఎంపీ ,ఎమ్మెల్యే, అభ్యర్థులు గురుమూర్తి, మురళీధర్ లు



తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (13-04-2024)తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా తనను, గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరిగ మురళీధర్ లను ఆశీర్వదించండి అండగా ఉండి, అభివృద్ధికి పాటుపడతామని తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి గూడూరు పట్టణంలోని జివిస్టి రాయల్ కళ్యాణ మండపంలో వైసిపి నాయకులు రాయకుండా నాగరాజు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా వైసిపి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, వైసీపీ సీఈసీ రాష్ట్ర సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ ఎలక్షన్ మేనేజ్మెంట్ కన్వీనర్ విజయ మోహన్ రెడ్డి, గూడూరు పట్టణ రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్ రెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి నాసిన నాగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి గురుమూర్తి మాట్లాడుతూ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అనేక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. ముఖ్యంగా గూడూరు నియోజకవర్గంలో సుమారు మూడు వేల కోట్ల రూపాయలతో కృష్ణపట్నం పోర్టు వరకు సుమారు 3000 వేల కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా ఏ రాష్ట్రంలో చేయని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టి ప్రజల్లో నిలిచిపోయారు అన్నారు. మీ ఇంట్లో అభివృద్ధి జరిగి ఉంటేనే ఓటు వేయమని అడిగే దమ్మున్న మగాడు దేశంలో ఒక్క జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఆత్మీయ సభకు అధ్యక్షత వహించిన వైసిపి ఆర్యవైశ్య నాయకులు వాయుగుండ్ల నాగరాజు మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ఐకాన్ గా జి ఎస్ రాయల్ దాతృత్వంతో నిర్మించిన టవర్ క్లాక్ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే వరప్రసాదరావు దాతల నుండి నిధులు సేకరించి వారి కుటుంబ సభ్యుల పేర్లు పెట్టుకోవడం ఆర్యవైశ్యులను కించపరిచారున్నారు. ఇప్పటికైనా జి ఎస్ రాయల్ జ్ఞాపకార్థం వారి పేరును టవర్ క్లాక్ కు ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్యులు సమిష్టిగా కోరారు. స్పందించిన ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు కచ్చితంగా పేరు ఉండేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు వాయుగుండ్ల సుధాకర్ రావు, నాయకులు చోళవరం గిరి, అన్నం మురళీధర్, ఆర్యవైశ్య నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# "ప్రచారంలో దూసుకుపోతున్న మంత్రి కాకాణి"

సి కె న్యూస్ ప్రతినిధి
"ముత్తుకూరు మండలంలో మంత్రి కాకాణి ఎన్నికల ప్రచారం"
"ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొంటున్న రైతులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు"
"సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండలం, పిడతాపోలూరు, మునునూరు వారి పాలెం గ్రామలలో శు క్రవారం నాడు ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి కాకాణి"
"ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి కాకాణి కి ఆశీస్సులు"
"మహిళలు మండుటెండని సైతం లెక్కచేయకుండా మంత్రి కాకాణి కి మంగళ హారతులు"
"మంత్రి కాకాణి ఎన్నికల ప్రచారంకు అడుగడుగునా ప్రజలు స్వాగతం"
"తమ గ్రామాలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించిన మంత్రి కాకాణి కే తమ ఓటు అంటున్న గ్రామాల ప్రజలు"
"నాన్ ఫిషర్ మాన్ ప్యాకేజీని అందించిన మంత్రి కాకాణి వెంటే ఉంటాం అంటున్న ముత్తుకూరు మండల ప్రజలు"
"ఫిషింగ్ జెట్టీ నిర్మించిన కాకాణి ని ఎప్పటికీ మర్చిపోమంటున్న మత్స్యకార కుటుంబాలు"
"భూములు కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించిన మంత్రి వెంటే నడుస్తామంటున్న యువత"
"సర్వేపల్లి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తయారు చేశామన్న మంత్రి కాకాణి"
"సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి ని 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించేందుకు సర్వేపల్లి ప్రజలు సిద్ధం"
"ప్రతి గ్రామంలో అదే ఆప్యాయత, అదే అభిమానంతో మండుటెండని సైతం లెక్కచేయకుండా ఎర్రటి ఎండలో మంత్రి కాకాణి వెంట ప్రచారంలో పాల్గొన్న పిడతాపోలూరు గ్రామ ప్రజలు"
"సర్వేపల్లి నియోజకవర్గం లో గ్రామాలన్నీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని పేర్కొన్న మంత్రి కాకాణి"
"గ్రామాల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరిచామని పేర్కొన్న మంత్రి కాకాణి"
"వడ్డిపాలెంలో కట్ట కింద ప్రజలకు అసౌకర్యం కలగకుండా సిమెంట్ రహదారులను ఏర్పాటు చేసామని పేర్కొన్న మంత్రి కాకాణి"
"జల్ జీవన్ మిషన్ కింద తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పైప్ లైన్ లను ఏర్పాటు చేసి మెరుగైన నీటి వసతిని కల్పించామని తెలిపిన మంత్రి కాకాణి"
"పిడతాపోలూరు గ్రామపంచాయతీకి సంబంధించి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి నాన్ ఫిషర్ మాన్ ప్యాకేజీని అందించి ఆదుకున్న ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని పేర్కొన్న మంత్రి కాకాణి"
"ముత్తుకూరు మండలంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయితి ప్రజలకు నాన్ ఫిషర్ మాన్ ప్యాకేజీ కింద 25 వేల రూపాయలను అందజేసిన ఘనత వైసిపి ప్రభుత్వందన్న మంత్రి కాకాణి"
"ముత్తుకూరు మండలంలో అపరిష్కృతంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించామని.. రాబోయే రోజుల్లో ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటిని కూడా పరిష్కరిస్తామని పేర్కొన్న మంత్రి కాకాణి"
"గడిచిన 5 ఏళ్ళలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు అమలు చేశామన్న మంత్రి కాకాణి"
"దేశంలో ఎక్కడా లేని విధంగా 3 వేల పింఛన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని పేర్కొన్న మంత్రి కాకాణి"
"సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా రాజకీయాలు చూడలేదని పేదరికమే అర్హతగా చూసామన్న మంత్రి కాకాణి"
"సర్వేపల్లి లో గతంలో ఎంతోమంది శాసనసభ్యులుగా పని చేసినా ఎన్నడూ లేని విధంగా గ్రామ గ్రామానా పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, సాగునీరు, త్రాగునీరు వసతి కల్పించామన్న మంత్రి కాకాణి"
"రైతులకు చుక్కల భూముల సమస్యతోపాటు అసైన్మెంట్ భూముల పట్టాలు పంపిణీ చేశామన్న మంత్రి కాకాణి"
"అన్యాప్రాంతమైన భూములకు పట్టాలు, నోషనల్ ఖాతాలు తెరిపించడం, ఇనాం భూములకు పట్టాలు అందించడం లాంటి అనేక సమస్యలను పరిష్కరించి రైతుల భూములకు యాజమాన్య హక్కు పత్రాలను అందించామన్న మంత్రి కాకాణి"
"సర్వేపల్లి నియోజకవర్గంలో గడచిన ఐదు సంవత్సరాలలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్న మంత్రి కాకాణి"
"సర్వేపల్లి లో కరోనా కష్టకాలంలో ప్రజలను పట్టించుకున్న తెలుగుదేశం నాయకుడే కరువయ్యాడు అన్న మంత్రి కాకాణి"
"కరోనా సమయంలో ప్రతి ఇంటికి ప్రభుత్వం ఇచ్చే రేషన్ కు అదనంగా 3 కోట్ల రూపాయలు విలువైన బియ్యం, వంట నూనె పంపిణీ చేశామన్న మంత్రి కాకాణి"
"కరోనా సమయంలో ప్రజల కోసం నిలబడ్డామని.. మృత్యువును సైతం ఎదుర్కొన్నామని తెలిపిన మంత్రి కాకాణి"
"రాజకీయాల్లో సోమిరెడ్డి లాంటి అదృష్టవంతుడు లేడని పేర్కొన్న మంత్రి కాకాణి"
"ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఎమ్మెల్యేగా, మంత్రిగా అవుతారని.. ప్రజలు వరుసగా ఓడించినా దొడ్డిదారిన సోమిరెడ్డి ఎమ్మెల్సీగా మారి మంత్రి పదవి సంపాదించాడని విమర్శించిన మంత్రి కాకాణి"
"అంత అరుదైన చరిత్ర సోమిరెడ్డి సొంతమన్న మంత్రి కాకాణి"
"సోమిరెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు నాన్ ఫిషర్ మాన్ ప్యాకేజీ కింద 25 వేలు కాకుండా 43 వేలను ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించిన మంత్రి కాకాణి"
"తెలుగుదేశం హయాంలో రైతులకు కనీస గిట్టుబాటు ధర కూడా కల్పించలేదన్న మంత్రి కాకాణి"
"సోమిరెడ్డి మిల్లర్ ల దగ్గర 50 కోట్ల రూపాయలు ముడుపులు మింగడం వల్లే రైతులు తమ ధాన్యాన్ని 12 వేల రూపాయలకు తెగ నమ్ముకుని తీవ్రంగా నష్టపోయారన్న మంత్రి కాకాణి"
"వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులు తమ ధాన్యాన్ని 22 వేల నుండి 24 వేల వరకు అమ్ముకుని సంతోషంగా ఉన్నారన్న మంత్రి కాకాణి"
"తెలుగుదేశం హయాంలో ధాన్యం ధరలు.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ధాన్యం ధరలను రైతులు గమనించాలన్న మంత్రి కాకాణి"
"నీరు చెట్టు, రైతు రథం పేరిట సోమిరెడ్డి అవినీతికి పాల్పడి రైతులను అడ్డుపెట్టుకొని దోచుకున్నాడన్న మంత్రి కాకాణి"
"మీ ఇంటి బిడ్డగా, మీ అందరికీ అండగా నిలిచి, మీ అందరితో కలిసి పని చేసానని తెలిపిన మంత్రి కాకాణి"
"సర్వేపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఎవరంటే మాలో ఒక్కడు, మా కుటుంబ సభ్యుడు, మా తోబుట్టువు, మా బిడ్డ అని చెప్పుకునే విధంగా పనిచేశానని తెలియజేసిన మంత్రి కాకాణి"
"ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండే కాకాణి గోవర్ధన్ రెడ్డి రెడ్డి గారికి మీ ఆశీస్సులు అందిస్తారా.. ఎన్నికల అప్పుడు మాత్రమే కనపడే సోమిరెడ్డిని ఆదరిస్తారా ప్రజలే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి"
"చంద్రబాబు నాయుడును ప్రజలు ఏమాత్రం నమ్మరన్న మంత్రి కాకాణి"
"రైతుల రుణమాఫీ, డ్వాక్రా రుణాల మాఫీ, ప్రతి ఇంటికి ఉద్యోగం అని చెప్పి చంద్రబాబు మోసం చేశాడన్న మంత్రి కాకాణి"
"వాలంటీర్ లు ఇళ్ల దగ్గరకు వెళ్లి పెన్షన్ లు ఇస్తుంటే చంద్రబాబు అడ్డుకున్నాడన్న మంత్రి కాకాణి"
"2019 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు నిలబెట్టుకున్నారని గుర్తుచేసిన మంత్రి కాకాణి"
"ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరితేనే ఓటు వేయమని ధైర్యంగా అడగగలిగిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు అని పేర్కొన్న మంత్రి కాకాణి"
"చంద్రబాబు డ్వాక్రా రుణాలకు సంబంధించి మాట తప్పితే ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు 4 విడతల్లో డ్వాక్రా రుణాలను పూర్తిగా మాఫీ చేసి మాట నిలబెట్టుకున్న వ్యక్తి అని ప్రశంసించిన మంత్రి కాకాణి"
"హామీలు ఇచ్చి ఎగ్గొట్టే చంద్రబాబు కావాలా.. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకున్న జగన్ మోహన్ రెడ్డి గారు కావాలా ప్రజలే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్న మంత్రి కాకాణి"
"సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు ఇప్పటికే రెండుసార్లు అత్యధిక మెజారిటీ అందించి గెలిపించారని, మరోసారి మీ సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసిన రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి డా౹౹ కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు"



# నేదురుమల్లి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరిన టిడిపి నాయకులు



సి కె న్యూస్ ప్రతినిధి దక్కిలి మండలం చాకలపల్లి గ్రామ ల నుండి నాయకులు,యల్ల వజ్జిరపల్లి గ్రామ ల నుండి రాపూరు వెంకటేశ్వర్లు,రాపూరు శ్రీనివాసులు,రాపూరు పోలయ్య,జాదం దామోదర్ %%.సుబ్బయ్య, గుర్రంకొండశంకయ్య, కంచర్ల చల్లమయ్య,అబ్బిశెట్టి వెంకటేశ్వర్లు,అబ్బిశెటీసుధాక ర్,కంచర్ల రవీంద్ర టిడిపి నుంచి వైఎస్ఆర్సిపి లోకి వలసలు
వారి అందరికి - కండవ కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారు
వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపక్ష పార్టీల నుంచి నేతలు, కార్యకర్తలు ఆకర్షితులవుతున్నారని, వారు వైఎస్సార్సీపీలో చేరుతున్నారని వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి, తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి చెప్పారు.
రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘనవిజయానికి కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# అదే ఆత్మీయత..ఆదే ఆదరణ..అదే అభిమానం



సీ కే న్యూస్ :సోమిరెడ్డి కుటుంబానికి అండగా వెంకటాచలం మండలం
పల్లెలను ప్రగతి బాటపట్టించిన సోమిరెడ్డికే తమ ఆశీస్సులంటున్న మండల ప్రజానీకం
రామదాసుకండ్రిగలో పర్యటించిన సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుమార్తె డాక్టర్ సోమిరెడ్డి సింధు రెడ్డిని తమ ఇంటి బిడ్డగా అక్కున చేర్చుకున్న గ్రామస్తులు
అక్రమ మైనింగ్ తో ఊరి చుట్టూ గ్రావెల్ గుంతలు ఏర్పరిచారని, పేదల భూములను అల్లుళ్లకు దోచి పెట్టేందుకు చేసిన కుట్రలను సింధురెడ్డికి వివరించిన రామదాసుకండ్రిగ వాసులు
ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని, టీడీపీ అధికారంలోకి రాగానే మళ్లీ మంచి రోజులు వస్తాయని ధైర్యం చెప్పిన డాక్టర్ సింధు

# ఆర్య వైశ్యులను చిన్న చిన్న చూపు చూసిన ఎమ్మెల్యే


-టవర్ క్లాక్ నిర్మాణానికి దాతలు నుండి విరాళాల సేకరణ
- టవర్ క్లాక్ కు కుటుంబ సభ్యుల పేర్లు ఆక్షేపణీయం
-జీఎస్ రాయులు దాతృత్వాన్ని కించ పరిచారు ....
-.అర్య వైశ్య నాయకులు ఆవేదన ...
-ఆర్య వైశ్యులకు అన్ని విధాల సహకరిస్తాం
-వైకాపా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీ,మద్దిల గురుపమూర్తి
-ఆశీర్వదించండి అండగా ఉంటాం
-అభివృద్ధికి పాటు పడతాం
- ఆత్మీయ సమావేశంలో ఎంపీ ,ఎమ్మెల్యే, అభ్యర్థులు గురుమూర్తి, మురళీధర్ లు



ప్రభాతదర్శిని,(గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి)తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా తనను, గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరిగ మురళీధర్ లను ఆశీర్వదించండి అండగా ఉండి, అభివృద్ధికి పాటుపడతామని తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి గూడూరు పట్టణంలోని జిఎస్టి రాయల్ కళ్యాణ మండపంలో వైసిపి నాయకులు రాయకుండా నాగరాజు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా వైసిపి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, వైసీపీ సీఈసీ రాష్ట్ర సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ ఎలక్షన్ మేనేజ్మెంట్ కన్వీనర్ విజయ మోహన్ రెడ్డి, గూడూరు పట్టణ రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్ రెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి నాసిన నాగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి గురుమూర్తి మాట్లాడుతూ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అనేక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. ముఖ్యంగా గూడూరు నియోజకవర్గంలో సుమారు మూడు వేల కోట్ల రూపాయలతో కృష్ణపట్నం పోర్టు వరకు సుమారు 3000 వేల కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా ఏ రాష్ట్రంలో చేయని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టి ప్రజల్లో నిలిచిపోయారు అన్నారు. మీ ఇంట్లో అభివృద్ధి జరిగి ఉంటేనే ఓటు వేయమని అడిగే దమ్మున్న మగాడు దేశంలో ఒక్క జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఆత్మీయ సభకు అధ్యక్షత వహించిన వైసిపి ఆర్యవైశ్య నాయకులు వాయుగుండ్ల నాగరాజు మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ఐకాన్ గా జి ఎస్ రాయల్ దాతృత్వంతో నిర్మించిన టవర్ క్లాక్ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే వరప్రసాదరావు దాతల నుండి నిధులు సహకరించి వారి కుటుంబ సభ్యుల పేర్లు పెట్టుకోవడం ఆర్యవైశ్యులను కించపరిచారున్నారు. ఇప్పటికైనా జి ఎస్ రాయల్ జ్ఞాపకార్థం వారి పేరును టవర్ క్లాక్ కు ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్యులు సమిష్టిగా కోరారు. స్పందించిన ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు కచ్చితంగా పేరు ఉండేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు వాయుగుండ్ల సుధాకర్ రావు, నాయకులు చోళవరం గిరి, అన్నం మురళీధర్, ఆర్యవైశ్య నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ...

- వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరిక...
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సీ కే న్యూస్ ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ కార్పోరెషన్లు,మండలాల నుండి భారీ ఎత్తున్న బీఆర్ఎస్ పార్టీ నుండి ప్రజాప్రతినిధులు,నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి,వారి చేతుల మీదుగా కండువా కప్పుకున్నారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ సమక్షంలో మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినవారు. ఈ సందర్భంగా మండలాల వారిగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ,సాల్లూరి నాగ జ్యోతి నర్సింగ్ రావు , సైడ్ జాంగిర్,జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ నుండి కోతాది శ్రీను, కార్పోరేటర్లు కోతాది శ్రీకాంత్, మెట్టు ఆశ కుమారి, కో ఆప్షన్ ఎండి నూరుద్దీన్ ఫారుక్ , కో ఆప్షన్ గండి నరసింహ నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, బండారి రమాదేవి మాజీ జడ్పీటీసీ,కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, అన్నం రాజు సుమిత్ర సురేష్, రావు, మాజీ ఎంపిటిసి నవనీత,కోఆప్షన్ ఆడం షఫీ ,మదేన్ రెడ్డి భూపాల్ రెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ తూముకుంట మున్సిపాలిటీ కౌన్సిలర్ రజిని వేణుగోపాల్ రెడ్డి, కో ఆప్షన్ సైడ్ బేగం దమ్మాయిగూడ మున్సిపాలిటీ కౌన్సిలర్ పాండాల అనురాధ యాదగిరి గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు కిరణ్ గుప్తా, వెంకట్ చారి, సంతోష్,బాలరాజు, కిషోర్ రెడ్డి మొదలుగుని వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు

# మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకముగా కలిసిన విజయ్ గాంధీ.

- పొడుభూముల సమస్యలు,ఎన్నికల సరళిపై విన్నపము.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 13,భద్రాద్రి కొత్తగూడెం పర్యటన నిమిత్తము విచ్చేసిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖామాత్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకముగా కలిసి నియోజకవర్గ పరిధిలోని గిరిజనలు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న పొడు భూముల సమస్య,రాబోయే పార్లమెంట్ ఎన్నికలు,ఇతరత్రా విషయాలపై గౌరవంగా విన్నవించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ.

# నాగర్ కర్నూల్ ఎంపీగా బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు ఖాయం



- కాంగ్రెస్ కు మాదిగలు ఓటు వేసే స్థితిలో లేరు
- నాగర్ కర్నూల్ మాత్రమే కాదు మిగతా రెండు స్థానాలలో కూడా
- 80 లక్షల మంది మాదిగ సామాజిక వర్గ ప్రజలు ఉన్నారు
- వందకు వంద శాతం ఆర్ఎస్పి ని గెలిపిస్తాం
- మాదిగలంతా కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది
- రేవంత్ రెడ్డి పై మండిపడుతున్న మాదిగలు
- ఆర్ఎస్పి నీ పార్లమెంట్ కు పంపుతాం

సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధి అయిన కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న ఓటర్లు ఈసారి కచ్చితంగా మాజీ ఐపీఎస్ మరియు బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలన్న గుసగుసలు ఆ పరిధిలో ఎక్కువ మొత్తంలోనే వినబడుతున్నాయి ఎందుకంటే ఆయన గురుకులాలలో కార్యదర్శిగా ఉన్నప్పుడు ఎంతో మంది పేద విద్యార్థులను ఆదుకొని ఉన్నత స్థాయికి ఎదిగేలా చేసిన గొప్ప నాయకుడు అంటూ, ఎందరో విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయం ఆయన గెలుపుకై ఆలోచిస్తున్నారనీ ఆ నియోజకవర్గ ప్రజలు మరియు ఆ పార్లమెంటు పరిధిలోని మిగతా 6 నియోజకవర్గాలు కూడా ఇదే ఆలోచనతో ఉన్నాయన్న ప్రచారం చాలా స్పష్టంగా వినబడుతుంది . ప్రస్తుతం మాజీ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మిగతా పార్టీల అభ్యర్థుల కంటే పది అడుగుల ముందే ప్రచారంలో ఉంటూ ప్రజల్లో చైతన్యం నింపుతూ నాగర్కర్నూల్ ఎంపీ సీటును కైవసం చేసుకోవాలన్న ఆలోచనతో ఉన్నారనీ ,ఎంతో మంది విద్యార్థులను ఇంతకుముందే స్వేరో ఫౌండేషన్ ద్వారా తన వైపు తిప్పుకున్న ఆయన ఈసారి ఈజీగా నాగర్ కర్నూల్ ఎంపీగా గెలుస్తానన్న ఆశతో ప్రజల్లోకి దూసుకెళ్తున్నాడు నాగర్ కర్నూల్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు నాగర్ కర్నూల్ ఎంపీగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను కచ్చితంగా గెలిపించుకుంటాము అని వందకు కు వంద శాతం చెప్పుకుంటున్నారు అన్న విషయం జోరుగా ప్రచారంలో కనబడుతుంది

మాదిగలు కాంగ్రెస్ కు ఓటు వేసే స్థితిలో లేరు...
మాదిగలను మోసం చేసిన వంతు రెడ్డి
మూడు ఎస్సి స్థానాలలో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వని పరిస్థితి
కాంగ్రెస్ ను చిత్తుగా ఓడిస్తాం అంటున్న మాదిగలు
రేవంత్ రెడ్డి ఫోన్ అంటే ఇదేనా..?
అని ప్రశ్నిస్తున్న మాదిగలు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మూడు ఎస్సి సామాజిక వర్గానికి చెందిన ఎంపీ సీట్లు ఉంటే ఒక్క సీటు కూడా మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వకపోవడంతో అక్కడ ఉన్న మాదిగలు నిరాశకు గురయ్యారని ఈ పార్లమెంటు ఎలక్షన్లో మాదిగలు ఒక్కరు కూడా కాంగ్రెస్ కు ఓటు వేసే ఛాన్స్ లేదని స్పష్టంగా కనబడుతుంది నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా నిలబడ్డ మల్లురవి స్థానికుడు కాకపోవడంతో ఆయనకు టికెట్ ఇచ్చినందున కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాదిగలు నిరాశకు గురయ్యారు ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి కి సొంత పార్టీలో ఉన్న మాదిగలు ఓటు వేసే ఛాన్స్ లేదని అర్థం అయిపోయింది మల్లు రవికి మాదిగలు ఒక్కరు కూడా ఓటు వేయదన్న విషయం క్లారిటీ అయిపోయింది ఇక మల్లురవి గెలుపు ఎంత వరకో వేచి చూడాల్సిందే.

బిజెపి వైపే చూడని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రజలు ఆ పరిధిలోని బిజెపి అభ్యర్థి అయిన మాజీ ఎంపీ రాములు కుమారుడు భరత్ ప్రసాద్ రాజకీయ అనుభవం లేకపోయినా ఎంతో అంత అనుభవాలతో ముందుకు సాగుదాం అన్న ఆలోచనతో సీనియర్ నాయకులైన వారితో పోటీలో దిగడం అక్కడ చాలా చర్చనీయమైన అంశం ఎలాగైనా ఎంపీగా గెలవాలన్న కసి భరత్ ప్రసాద్ లోపల కనబడుతుందని అక్కడి స్థానికులు చెబుతున్నారు కానీ విషయానికి వస్తే బిజెపి కేంద్రంలో అధికారానికి వస్తే రాజ్యాంగానికి ప్రమాదం అన్న ఆలోచనలో ఉన్న ఎస్సీ సామాజిక వర్గాల ప్రజలు ఎలాగైనా ఈసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకుండా చూడాలన్న కసి వీరిలో కూడా చాలా గట్టిగానే కనబడుతుంది బిజెపి అభ్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి ఇద్దరు కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారైనప్పటికీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వైపు మాదిగలంతా మొగ్గు చూపుతున్నారన్న విషయం బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ కి కూడా క్లారిటీ అయిపోయింది ఎందుకంటే ఆయన వైపు స్వేరో టీం మరియు విద్యార్థుల టీం మరియు సొంత క్యాడర్ ఉన్నందున కూడా ఆర్ఎస్పి గెలుస్తాడన్న నమ్మకం మిగతా అభ్యర్థులపై కనపడుతుంది ఇక నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ సీటు ఎవరు కైవసం చేసుకుంటారో చివరి వరకు వేసి చూడాల్సిందే.





# వైసిపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

- నియోజకవర్గం నలుమూలల నుంచి బైక్ ర్యాలీకి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు
- బైక్ ర్యాలీలో పాల్గొన్న మేరిగ మురళీధర్, మద్దెల గురుమూర్తి
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న గూడూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎంఆర్సి రెడ్డి




గూడూరు,ఏప్రిల్ 13(నేటి ఆయుధం ప్రతినిధి) వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పట్టణంలో సుమారు రెండువేల బైక్ లతో భారీ బైక్ ర్యాలీకి శనివారం నాడు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి ప్రచార రథం మీద మేరిగ మురళి ,మద్దెల గురుమూర్తి నియోజకవర్గపు నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి ఎద్దల నరేందర్ రెడ్డి, చేవూరు విజయ మోహన్ రెడ్డి జడ్పిటిసి యామిని పార్టీ సీనియర్ నాయకురాలు పోణక దేవసేనమ్మ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ కూడలి నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ సంఘం థియేటర్ మీదుగా గాంధీ బొమ్మ సాదుపేట సెంటర్ అండర్ బ్రిడ్జ్ ద్వారా రెండో పట్టణంలోని జి.ఎస్ రాయల్ సెంటర్ కోర్టు సెంటర్ మాలవ్యనగర్ సొసైటీ మీదగా ర్యాలీని నిర్వహించారు. అనంతరం మేరిగ మురళి మీడియాతో మాట్లాడుతూ ఇచ్చిన హామీలను 90 శాతం నెరవేర్చిన వ్యక్తి మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనే రాబోయే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి మరొకసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తి మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సమన్యాయం పాటిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఇలాంటి సంక్షేమ ప్రజలు కావాలనుకుంటే మరొకసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు నాసిన నాగులు బోమిడి శ్రీనివాసులు మల్లు విజయ్ కుమార్ రెడ్డి బాబు రెడ్డి కొండూరు సునీల్ రెడ్డి అశోక్ పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.


# అగ్నిమాపక శాఖ వారి ఫైర్ సర్వీసెస్ కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలను ఆవిష్కరించిన రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి



సి కె న్యూస్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ శాఖ ద్వారా ఫైర్ సర్వీసెస్ వీక్ కార్యక్రమం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీల మధ్య నిర్వహించబడుతుంది. ఈ నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో విపత్తు నిర్వహణ అవగాహన చర్యలలో భాగంగా కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపిఎస్ గారు ఎల్ బి నగర్ లోని క్యాంప్ కార్యాలయంలో విపత్తు నిర్వహణ మరియు అగ్నిమాపక శాఖ వారి ఫైర్ సర్వీసెస్ వీక్‌లి పోస్టర్లు మరియు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ. విపత్తు నిర్వహణ మరియు అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జరిగే ఫైర్ సర్వీసెస్ వీక్ లో భాగంగా రాచకొండ పరిధిలో నివాస గృహాలు, పరిశ్రమలు, పాఠశాలలు, గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్ లు మరియు ఇతర ప్రదేశాల్లో అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాలను నివారించడానికి పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎటువంటి అగ్ని ప్రమాదం జరిగినా తక్షణమే 101 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసిపి కాశీ రెడ్డి, హయత్ నగర్ స్టేషన్ ఫైర్ అధికారి మరియు హయత్ నగర్, ఎల్ బి నగర్ ఫైర్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన సమన్వయ సభ్యులుగా హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నియామకం


98664 48821
harivardhan1000@gmail.com
MEDCHAL-MALKAJGIRI DISTRICT CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Hyderabad-500 001.
Singireddy Hari Vardhan Reddy
President
Medchal-Malkajgiri District Congress Committee
TPCC Senior Official Spokes Person
Date : 11-04-2024
11th April,2024
ORDER
DCC appointing a co-ordination committee in Medchal Assembly Constituency for the Parliament elections with below mentioned members

| S.No | Name | Designation | Contact number |
|---|---|---|---|
| 1 | Sri Thotakura Vajresh Yadav | Contested MLA, Medchal | 9391036130 |
| 2 | Sri Sharath Chandra Reddy | Z P Chairman, Medchal | 9949824333 |
| 3 | Sri Nakka Prabhakar Goud | Contested MLA, Medchal | 9395344434 |
| 4 | Sri Mohammed Muzibuddin | Haj committee member, Telangana | 9849121021 |
| 5 | Sri Paladugu Amarender Reddy | Legal cell joint convener, TPCC | 9848098153 |
| 6 | Sri Panga Haribabu | Municipal councilor, Nagaram | 9182578741 |

All Congress Party Presidents of A&B Block, Corporations , Municipalities, Mandals & Villages in Medchal Assembly Constituency are here by informed to co-ordinate with this committee to complete all the new members joining activities for the upcoming Parliament elections.
For MEDCHAL MALKAJGIRI DISTRICT CONGRESS PARTY
S.Harivardhan Reddy
PRESIDENT
DISTRICT CONGRESS COMMITTEE MEDCHAL-MALKAJGIRI
H.NO.8-7-54/1,Hari vardhan Reddy Lane, R.R. Nagar, HAL Colony, Old Bowenpally,Secunderabad-500 011,Telangana State.

సికే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాలైన మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి ,ఉప్పల్, మల్కాజ్ గిరి ,మరియు సికింద్రాబాద్ జిల్లాలోని కంటోన్మెంట్ నియోజకవర్గాలకు రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల సమన్వయం, పార్టీలోకి నూతనంగా వచ్చేవారితో సంప్రదింపులు, మరియు పాత, కొత్త నాయకులను సమన్వయం చేయడం కోసం అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమన్వయ కమిటీలను వేయడం జరిగింది. ఈ కమిటీలలో ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో పాటు ముఖ్య నాయకులను సమన్వయ కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది. ఈ కమిటీ వచ్చే నెల 13వ తేదీన పార్లమెంటు ఎన్నికలు ముగిసేంతవరకు పని చేస్తుంది. కావున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు ఈ విషయాన్ని గుర్తించగలరు. ఇట్లు మీ సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధిబి